




# సూర్య


www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 05 జూన్ 2025

పేజీలు 12


## ప్లానింగ్‌లో.. రీ'ఛార్జ్‌షీట్'!




-ప్రభుత్వం మారి ఏడాది కావస్తున్నా మారని వైసీపీ లాయర్


- ప్రభుత్వానికి రూ. 100 కోట్ల ఆదాయం బూచీచూపి అదే అక్రమ వసూళ్లు
- 254 ఫైల్స్‌లో ఉన్నవారిని తప్పిస్తూ అమాయకులవే టార్గెట్
- అన్నీ తెలిసినా దర్యాప్తు, నిఘా జిల్లా అధికారులు మౌనం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మిమ్మల్ని అడిగే వారు లేరు. ప్రశ్నించేవారు అంతకన్నా లేరు. అడ్డదిడ్డంగా ఎంత పడితే అంతా సంపాదించుకున్న వారికి సంపాదించుకున్నంత. అనతి కాలంలోనే కోటీశ్వరులు కావాలన్నా. అనంతపురం నగర పాలకుల ముందున్నది ప్లానింగ్ విభాగం. ఈ అనంతపురం నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు హద్దు పద్దు లేకుండా సాగుతున్నాయి అన్నది జనం ఎరిగిన సత్యం. దర్యాప్తు నిఘా సంస్థలు సైతం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఆ విభాగంలోని ఆ ఉన్నతాధికారిణి ఆపై అధికారి మద్దతుతో ఇష్టం వచ్చినట్లుగా పలు భవంతులకు అనుమతులు మంజూరు చేయడం ఒక ఎత్తు అయితే. తన కింద పనిచేసే ప్లానర్స్ ను అడ్డం పెట్టుకొని అనంతనగరమంతా అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తున్నదన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీరి దూకుడు ఏ స్థాయిలో ఉందంటే హద్దులు చెరిపేసి మరీ పలువురు పేదలు ఏర్పాటు చేసుకున్న బంకులపై ప్రతాపం

మిగతా 4లో

## తొలి కోవిడ్ కేసు నమోదు..

- భయాందోళనలో ప్రజలు
- నగరంలోని పాతూరులో తొలి కేసు నమోదు



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పాతూరులో తొలి కోవిడ్ కేసు నమోదయింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పాతూరులో ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే తొలి కోవిడ్ కేసు నమోదు అయింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో కోవిడ్ కేసులు లేవని అధికారులు చెందాల్సిన అవసరం లేదని చెబుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా తొలి కోవిడ్ కేసు నమోదవడంపై ప్రధానంగా అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇప్పటికే కోవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ కేసులో నమోదవుతున్న నేపథ్యంలో కోవిడ్ నుంచి ప్రజలను రక్షించేందుకు తప్పనిసరిగా తగిన సూచనలను పాటించాలని ఆదేశించారు. నగరంలోని పాతూరులో తొలి కేసు నమోదవడంతో అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## కాసులిస్తేనే.. సర్వే గొలుసు గలగల!!

- ఖద్దర్ చొక్కాకు ఓ న్యాయం.. మాసిన చొక్కాకు మరో న్యాయం..
- నెలలు గడిచినా సరిహద్దు సర్వే ఉండదు -మాటలతోనే మాయాజాలం



**లేపాక్షి , మేజర్ న్యూస్:**సామాన్య రైతులు సర్వే చేసి తమకున్న అరకొర పొలం భద్రపరుచుకుని ముందు కెళ్లాలంటే సర్వేకు చలానా కట్టి నెలలు గుడుస్తున్న సామా న్యుని సర్వే సమస్య తీరక పోగా కాసులిస్తే నే సర్వే గొలుసు పొలంలో గలగలాడు తున్న పరిస్థితి లేపాక్షి తహసిల్దార్ కార్యా లయం నందు జరుగుతోంది. మండలంలోని 12 గ్రామ పంచాయితీలలో లేపాక్షి పంచాయతీ కీలక మైంది. రియల్ వ్యాపా రాలతో పాటు ప్రైవేటు లేఔట్లలో వ్యాపారాలు భారిగా పెరిగాయి. ప్రైవేటు స్థలాలను, భూము లను కొనుగోలు చేసే కొనుగోలు దారులు స్థలాల హద్దులు కొలతలు ప్రాధాన్యత ఇచ్చి సర్వేలు నిర్వహించుకుం టూరు. ఈ వ్యాపారులు బద్దరు చొక్కా నాయ కులు తమ పనులు వేగంగా పూర్తిఅవడానికి ఒత్తిళ్లు చేస్తే పంచాయితీలోని సర్వే గొలుసు ముడుపుల్ కోసం మాసిన చొక్కాలకు ఓ న్యాయం కాసుల చొక్కాలకు మరో న్యాయం చేస్తున్నారు. అయితే రైతులు ప్రభుత్వానికి చలానా తీయడంతతో పాటు అధికారుల చుట్టు ప్రదిక్షణలు చేయడం జరుగుతోంది. దీన్ని ఆసరాగా తీసుకున్న అధికారులు పరిశీలిన పేరుతోను. నోటీసు లు, రీ సర్వేలు, ప్రోటోకాల్ తదితర సమస్యలు చెప్పి నేడోరేపో అంటు మాయ మాటలు చెప్పి కాలం వెలదీస్తు న్నారు.

మిగతా 2లో

## అనంతలో హోరెత్తిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ

- భారీగా తరలివచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు
- అధికారం కోసమే సూపర్ సిక్స్ హామీలు.... ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కాదు..
- చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు వెన్నుపోటే!!
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నా... ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ... వైసీపీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ హోరెత్తింది. ముందుగా పాతూరులోని తాడిపత్రి బస్టాండ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి అనంతతో పాటు వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు బాబు ష్యూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కలెక్టరేట్ వద్దకు చేరుకున్నాక నాయకులు ప్రసంగించి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం

మిగతా 2లో



## వెన్నుపోటు దినానికి తరలిన వైసీపీ నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం రాయదుర్గం నియోజకవర్గంలో తలపెట్టిన వెన్నుపోటు దినాన్ని హీరేహాళ్ మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు తరలి వెళ్లారు.. అనంతరం మండల కన్వీనర్ గోడసలపల్లి రవీంద్రనాథ్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు తొండా వెంకటేశులు, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి బూత్ కమిటీ అధ్యక్షులు అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి సందీప్ పటేల్ , మాట్లాడుతూ చంద్రబాబు దగా పాలనకు సంవత్సరం పూర్తయిన సందర్భంలో ఇదే దినాన్ని వైసీపీ అధిష్టానం వెన్నుపోటు దినంగా నిర్వహించామన్నారు.. అబద్ధపు బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన చంద్రబాబు పాలనకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పద్మనాబ్ రెడ్డి, హనుమాపురం శివరాం రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు మురడి రవీంద్ర రెడ్డి, జయరాం రెడ్డి, ,లింగప్ప, జిల్లా యువజన కార్యదర్శి మంజునాథ్, కల్యం చిత్రయ్య, శివారెడ్డి, గవిసిద్ధ, పాల్గొన్నారు.

## 9న ప్రభుత్వ ,ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో అడ్మిషన్లు

హిందూపురం మేజర్ న్యూస్: – శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ఐ టిఐ కళాశాలలో 2025 –26 సంవత్సరానికి అడ్మిషన్లను జూన్ 9న నిర్వహిస్తున్నట్లు హిందూపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా కన్వీనర్ పి. రాయపు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులకు మెరిట్ లిస్ట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, దరఖాస్తుదారులు కౌన్సిలింగ్కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటి కళాశాల హిందూపురం పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి పురపాలక సంఘం ప్రామిక పాఠశాల ఆవరణం నందు హాజరవ్వాలని ఆయన తెలిపారు.

## రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునః ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో సింగరెడ్డి పల్లి లో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునః ప్రారంభం చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయని లబ్ధిదారులకు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చని, 65 సంవత్సరాల పై బడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీవాణి, టీడీపీ నాయకులు మూర్తి, చిన్న కృష్ణ, నారాయణ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నాగేంద్ర, హరీష్, నరసింహులు పాల్గొన్నారు.

## భూమిని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండలంలోని దిమ్మగుడి గ్రామంలో చాకలి ఇనాం భూమిలో కొంత భాగాన్ని ఇతరులు సాగు చేసుకుంటూ అనుభవిస్తుండగా రీసర్వేలో బయటపడటంతో వాటి భూమిని పరిశీలించేందుకు బుధవారం డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున తో పాటు మండల తహసిల్దారు ఉషారాణి సర్వేయర్లు ప్రసాదు తదితరులు తరలివచ్చారు వివరాల్లోకి వెళితే గ్రామంలో సర్వే నెంబరు 145 లో 26.26 ఎకరాల ఉండగా గ్రామానికి చెందిన రామదాసు అనే రైతు తన పొలం పక్కనే ఉన్న చాకలి ఇనాం భూమిలో 1.5 ఎకరాలను 35 ఏళ్లుగా సాగు చేసుకుంటూ మామిడి చెట్లు పెంపకం చేపట్టారు దీంతో చాకలిగినం సాగు చేసుకుంటున్న శంకర్ తో పాటు మరో రైతులు కలిసి ప్రజా ఫిర్యాదుల దినోత్సవం లో దరఖాస్తు చేసుకోగా అధికారులు వచ్చి భూమిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు రీ సర్వేలో కూడా ఈ భూమికి సంబంధించిన వివరాలు బయట పడ్డాయని రెవెన్యూ అధికారులు తెలిపారు రామదాసు సాగు చేసుకున్న భూమికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అతను సాగుచేసిన మామిడి చెట్లు సుమారు పెద్ద చెట్లు కావడంతో తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరగా చాకలి ఇనాం భూమి యజమానులను పొలం వద్దకు అధికారులు పిలిపించి పరిష్కార మార్గంపై దృష్టి సారించారు ఇరువురు రైతులతో అధికారులు చర్చించి పరిష్కారం వైపు చర్యలు తీసుకుని ప్రయత్నం చేపట్టారు.



## పేరూరు జలాశయానికి నీరందించే పనులు పునఃప్రారంభించాలి..

### – హంద్రీనీవా అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే పరిటాల సునీత..

### – అన్ని చెరువులకు నీరందేలా తూములు ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు..



**రామగిరి మేజర్ న్యూస్:** జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు అప్పర్ పెన్నార్ (పరిటాల రవీంద్ర సాగునీటి పథకం) జలాశయానికి నీరందించే పనులు పునఃప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని హంద్రీనీవా అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి హంద్రీనీవా అధికారులతో సమావేశమయ్యారు. హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరందించే పనులు కొంత వరకు జరిగాయని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అవి ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. అప్పట్లో భూసేకరణ జరిగిందని.. ఇంకా రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరులశాఖ మంత్రి దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లామని.. దీనిపై ప్రస్తుత పరిస్థితి గురించి మీరు నివేదికలు పంపాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, భూములకు ఎంత వరకు పరిహారం ఇవ్వాలన్న దానిపై నివేదిక ఇవ్వాలన్నారు. త్వరలోనే ఆర్థిక మంత్రిని కలిసి పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విధంగా తూములు, కాలువపై రైతులకు అనుకూలంగా బ్రిడ్జిలు ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్దేశిత చెరువులన్నింటికీ నీరందించేలా తూములు ఏర్పాటు చేసినట్టు, బ్రిడ్జిలు కూడా నిర్మిస్తామని అధికారులు వివరించారు. మరో రెండు చెరువులకు కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పగా.. వాటికి కూడా త్వరలోనే తూములు ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. త్వరితగతిన పేరూరు జలాశయంకు సంబంధించిన నివేదికలు పంపి జలాశయంకు నీరందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ అధికారులకు సూచించారు.

## అనంతలో హోరెత్తిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ

**మొదటి పేజీ తరువాయి**

అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ముందు కూటమి నేతలందరూ... ముఖ్యంగా చంద్రబాబు అధికారంలోకి రావడం కోసం... సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు తప్ప... ప్రజలకు సంక్షేమ పథకా లు అందించాలి, అభివృద్ధి చేయాలని కాదని... కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే ఆదాయాలు సమకూర్చు కుంటూ... ఏడాది పాలనలో ఒక్క ఆమె కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చ కుండా... హామీలన్నిటిని గాలికి వదిలేసి... ప్రజలను నట్టేట ముంచారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామ న్నారని, తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు అందిస్తామని,మహిళలకు ప్రతి నెలా రూ.1500, నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి అన్నారు. కానీ ఏడాదిగా చంద్రబాబు అందరినీ నిలువునా మోసం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాక ప్రజలను తప్పుదోవ పట్టించడా నికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైఎస్ఆ ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. చివరకు హత్యలకు కూడా వెనుకాడడం లేదు. ప్రతిపక్ష నాయకులు, వారి కుటుంబ సభ్యులపై కేసులు పెట్టే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి. తమకు ప్రజలు ఏకపక్ష విజయం అందించారని చెప్పుకుంటూ కూటమి పార్టీల నాయకులు ఏడాది గడిపేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం పనిచేసే పార్టీ కాదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమమే లక్ష్యం అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలకు వెన్నుపోటు పొడవడం ఖాయమని,. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు అన్నారు. 2014లో కూడా డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించారని, రైతులకు రుణాలు మాఫీ చేస్తానన్నారు. చివరకు అధికారంలోకి రాగానే వారికి వెన్నుపోటు పొడిచారన్నారు. 2024లోనూ వైఎస్ జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ఏడాదిగా దుష్టపాలన సాగిస్తున్నారు. గత వైసిపి పాలనలో కరోనా కష్టకాలంలోనూ.... ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు.వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది అవుతున్నా సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదన్నారు. సంపద సృష్టి జరిగితే పథకాలు ఇస్తామనడం దారుణమన్నారు. అమరావతితో కొన్ని బిల్డింగులు కట్టడం అభివృద్ధి కాదని, గ్రామగ్రామాన అది కనిపించాలని తెలిపారు. జగన్ హయాంలో విద్యావ్యవస్థ ఓ వెలుగు వెలిగితే నేడు నిర్వీర్యం అవుతోందని మండిపడ్డారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో వైఎస్ఆర్సిపి నేతలు ఎమ్మెల్సీ మంగమ్మ, మహాలక్ష్మి శ్రీనివాస్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య,వైసిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాసులిస్తేనే.. సర్వే గొలుసు గలగల!!

**మొదటి పేజీ తరువాయి**



అంతేకాకుండా రైతు సమస్యలు పట్టని సర్వే అధికా రులు కాసులిస్తే అర్ధరాత్రైనా మొబైల్ ఫోన్ టర్చైట్ వెలుతురులో పనులు చేయడం జరుగు తోంది. అయితే ప్రస్థు తం లేపాక్షి ప్రాంతంలో గత ఆరు నెలలు నుండి పరిశ్రమలు వస్తాయని ప్రచారం పెద్ద ఎత్తున జరుగు తుండడంతో అరకొర భూమి ఉన్న రైతన్న తమ భూములు పరిస్థితి ఏమిటని ఉన్నదానినైనా భద్రపరుచుకోవాలనే భావనతో సర్వేవైపు చూస్తున్నారు. దాన్ని ఆసరాగా తీసుకున్న ఓ పంచాయితీ గొలుసు ముడుపులు వైపే చూస్తున్నట్టు తెలుస్తోంది. సామాన్యనికి మాత్రం చిన్న పాటి సర్వే జరగాలంటే చుక్కలు చూపిస్తున్నారు. లేపాక్షి పంచాయతీ పరిధిలో పదుల సంఖ్యలో ఇలాంటి పరిస్థితులు ఉండ డంతో ఆర్డీవో జాయింట్ కలెక్టర్ తో పాటు రెవెన్యూ సర్వే విభాగానికి కూడా పెద్ద ఎత్తున రైతన్నలు తమ సమస్యలపై విరుద్ధరిస్తున్నట్టు తెలుస్తుంది ఇప్పటి కైనా సంబందిత అధికారులు సర్వే నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి సామాన్య ప్రజలకు న్యాయం జరిగే చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి మాజీ మండలాధ్యక్షుడు మృతి..

### – పలువురు నాయకుల నివాళులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చిలమత్తూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు నరసింహప్ప మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఆయన పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హిందూపురం భారతీ య జనతా పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆదర్శ్ కుమార్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షులు నరసింహప్ప మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, బిజెపి కార్యక్రమాలు, ఆయన పార్టీకి చేసిన సేవ తినలేనిదిని కొనియా డారు.నివాళులర్పించిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు వరప్రసాద్, టికె బాబు. హిందూపురం బిజెపి సీని యర్ నాయకులు మోహ న్, హిందూపురం పట్టణ మాజీ అధ్యక్షులు శంకర్, చిలమత్తూరు మండల సీనియర్ నాయకులు సి. చంద్రశేఖర్, బలా పురం శ్రీనివాసులు, ఎస్ లక్ష్మీ నారాయణప్ప, అంపన్న, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పొడవటం

### చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

**-మాజీ శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డి**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డి అధ్యక్షతన గుంతకల్లు పట్టణంలో వైవిఆర్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బారి స్థాయిలో బైక్ ర్యాలి నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు చేతగాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ఆంధ్రరాష్ట్ర 5.కోట్ల మంది ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ పార్సన్ భవానీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రాంజినేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్క భిమలింగప్ప, పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల నియోజకవర్గం అధ్యక్షులు, గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

### విడపనకల్లులో వెన్నుపోటు దినం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ఉరవకొండలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు, అబద్ధపు హామీలకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రమేష్, వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షుడు నాగేంద్ర, మండల బిసి సెల్ నాయకుడు గిరి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సుంకన్నలతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.. తీరిన లో వోల్టేజ్ సమస్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొలిమి కాలనీ ప్రాంతంలో ప్రజలు లో వోల్టేజ్ సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయ డంతో లో వోల్టేజ్ సమస్య తీరిపోయిందని తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మైనార్టీ నాయకులు కట్టుబడి కలందర్ తెలిపారు. కొత్తగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఒకటో వార్డ్ కొలిమి ప్రాంతంలో తెదేపా నాయకులు బుధవారం దగ్గరుండి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆర్కే కాజా, మీనుగ పెద్దన్న, గోల్డ్ స్మిత్ హొసిన్, అనిల్, జమీల్, విద్యుత్ గురుమూర్తి, లైన్మెన్ శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ప్రజా సంక్షేమం పట్టడం లేదు

**కూటమి పాలనను వ్యతిరేకిస్తూ**
**వెన్నుపోటు నిరసన ర్యాలీ**
**మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త**
**వై విశ్వేశ్వర్ రెడ్డి**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2025 జూన్ 4వ తేదీ నాటికి ఏడాది దాటిపోయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజధాని అమరావతి జపం తప్ప, ప్రజా సంక్షేమ పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఏడాది కూటమిపాలనను వ్యతిరేకిస్తూ ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ కార్యక్రమం స్థానిక ఊరగాద్రి చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అక్కడ ఏడాది పాటు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వ విధ్వంస, అరాచక పాలనపై మాజీ ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిందని, ఏ పథకాన్ని అమలు చేసిన పాపాన పోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పోలీసులను వినియోగిస్తూ, జగన్ పాలనలో పనిచేసిన అధికా రులను, మాజీ మంత్రులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో వారిని హింసిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో హంద్రీనీవాను తానే ప్రారంభించినట్లు సీఎం చంద్రబాబు, మంత్రి కేశవ్ చాయాపురం సభలో అబద్ధాలు వల్లించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వెలిగొండ నరసింహులు, కరణం పుష్పావతి, దేవి భాయ్, ఉరవకొండ, వజ్రకరూర్ సర్పంచులు మీనుగ లలిత, మోనాలిసా, జడ్పిటిసి పార్వతమ్మ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, పార్టీ కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, బసవరాజ్, రాకెట్ల అశోక్ కుమార్, దయ్యాల నాగరాజు, మాజీ ఎంపీపీలు చందా చంద్రమ్మ, ఏసి ఎర్రి స్వామి, మోపిడి సర్పంచ్ సిద్ధప్ప, వార్డు సభ్యుల సర్మస్, మూలిగిరిపల్లి పల్లి ఓబన్న, ఆమిద్యాల రాజేష్, వడ్డే ఆంజనేయులు, దాదా పీర్, మైనుద్దీన్, మూలిగిరి పల్లె బసవరాజ్, అమిలినేని అనిల్ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సుపరిపాలన
## మొదలై ఏడాది

**సంక్రాంతి పండుగను తలపించే విధంగా**
**ముగ్గుల పోటీల వేడుకలు**
**కూటమి ప్రభుత్వంతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**
**- కూటమి నాయకులు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజా పాలనను కూటమి ప్రభుత్వం స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గుంతకల్లు నియోజకవర్గం, పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో మహిళలతో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలను నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయభాద్యుడు వాసగిరి మణికంఠ, ఎన్డీఏ (బిజెపి, తెలుగుదేశం, జనసేన) కూటమి శ్రేణుల సమక్షంలో ఘనంగా సంక్రాంతి పండుగను తలపించే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన దుర్మార్గమైన విధానాలన్నింటిపై అనునిత్యం పోరాడుతూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్నందున ప్రజలందరికీ ముఖ్యంగా మహిళ మాతృమూర్తులకు ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలోను స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ నాయకత్వంలో నియోజకవర్గంలో సుపరిపాలన మొదలై ఏడాది అయిందని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వీర మహిళలకు భారీ ఎత్తున మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న 40 మంది వీరమహిళకు కన్సిలేషన్ ప్రైజెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఈ బండి శేఖర్ తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు బిజెపి సీనియర్ నాయకులు హరిహర నాథ్, సింగంశెట్టి విశ్వనాథ్, శ్రీదేవి, గుర్రం సూర్యనారాయణ, మహేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు మస్తానప్ప, అంజి, హనుమంతు ఫజల్, మహమ్మద్ ఖాజా, కనకవిటి మోహన్, నందీశ్వర్, చిప్పగిరి ప్రతాప్, ఆనంద్ రెడ్డి, అశోక్, జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సుంకర కృష్ణ, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుంకర నాగరాజు, పూల ఎర్రి స్వామి, ధన మైనార్టీ నాయకుడు దాదు, ఆటో భాష, నాగేంద్ర, అమర్, హరీష్, గిరిధర్ ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవ్ ఆర్డిటి అంటూ పాదయాత్ర... అడ్డుకున్న పోలీసులు

**- పాదయాత్ర చేసిన మాజీ ఎంపీ రంగయ్య**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆర్ డి టి సంస్థను పరిరక్షించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధి%శీ%పచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ తలారి రంగయ్య బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ముందుగా గొంచితాండ గ్రామం నందు సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్తున్న విధంగా రాజకీయ లబ్ధి కోసం పాదయాత్ర చేయట్లేదని ఆర్డిటి సంస్థ 50 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాలకు (ఎస్సీ ఎస్టీ, బిసి) ఎన్నో సేవలు అందించిందని పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యానందించిందని, ఇంటి నిర్మాణాలు చేపట్టిందని, ఆరోగ్యపరంగా హాస్పిటలు నిర్మించి ఉచితల సేవలు అందించిందని ఈ ఆర్డిటి సంస్థ ద్వారా ఎంతోమంది లబ్ధి పొందారని, ఇలాంటి సంస్థను పరిరక్షించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునర్దరింపజేయాలని పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శివరామి రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెట్ట గోవింద రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్ కళ్యాణదుర్గం నియోజకవర్గం నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు, తిప్పేస్వామి చందనా శివాజీ, పాల్గొని పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ పాదయాత్రను పోలీసులు గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు కళ్యాణ దుర్గం డిఎస్పి రవిబాబు, సిఐలు ఎస్సైలు బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ దగ్గర పోలీస్ వాహనాలు అడ్డంపెట్టి పాదయాత్రను అడ్డగించడంతో ప్రజలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించడంతో ఉద్రిక్తత నడుమ కొంచెం సేపు పాదయాత్ర నిలిచిపోయిన మరల పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్ర బ్రాహ్మణపల్లి మీదుగా నరసాపురం, కుర్లగుండ వరకు దాదాపు 8 కిలోమీటర్స్ వరకు పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు సేవ్ ఆర్ డి టి అంటూ స్లోగాన్లతో పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ కన్వీనర్లు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మనసు ప్రశాంతత, ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలి

## – ప్రధాని మోడి, సీఎం చంద్రబాబు సైతం యోగా చేస్తారు – యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

## – కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, జేసీ అభిషేక్



కదిరి, మేజర్‌న్యూస్ : మనసు ప్రశాంతంగా, మనం ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రతి రోజూ యోగా ఆసనాలు వేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కదిరి పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ స్వాగత తోరణం వద్ద బుధవారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట, జిల్లా కలెక్టర్‌లు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే పిలుపు మేరకు పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమానికి ఉద్యోగులు, పట్టణ వాసులు, రాజకీయాలు నాయకులు తరలివచ్చి, యోగా శిక్షకులు పాల్గొన్న వారిచేత యోగా ఆసనాలు వేయించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, జేసీ, నాయకులు, ఉద్యోగులకు శుభోదయం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని, అందులో భాగంగానే కదిరిలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు సైతం యోగా చేస్తారని, యోగ చేయడంతో వారు ఆరోగ్యంగా ఉంటూ, యువకుల్లా ముందుకు సాగుతున్నారని తెలిపారు. వారిలాగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత నెల 21 నుంచి పుట్టపర్తి నుండి ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చిన, ఒత్తిడిల నుండి విముక్తి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖాచారి, నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, బాబయ్య, ఎంపీడీఓ పోపల్స్, కౌన్సిలర్లు, ఉద్యోగులు, నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.



## ఏడాది ప్రజా పాలనపై టిడిపి నాయకుల సంబరాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి... ఏడాది ప్రజా పాలన పూర్తి చేసుకోవడంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది ప్రజా పాలనకు నాంది పలికిన శుభదినం రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా నాలుగేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు క్రియాశీలక నాయకులు, వివిధ అనుబంధ కమిటీ నాయకులు, యువత పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చిన ఉద్యోగులకు కావాల్సిన స్థానాలు..

## ఇవ్వని వారికి దూర ప్రాంతాలకు బదిలీ

### – సాంఘిక సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలలో వసూళ్ల పర్వం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖల నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలలో... కీలక అధికారిణి డబ్బులు ఇచ్చిన వారికి కావాల్సిన స్థలాలకు.... డబ్బులు ఇవ్వని వారికి దూర ప్రాంతాలకు బదిలీలు చేపట్టి... భారీగా ముడుపులందుకొని.. బదిలీల ప్రక్రియ అంతా పూర్తి చేసి ఆపై జిల్లా అధికారిణి పదోన్నతి పై పక్కనున్న జిల్లాకు వెళ్లిపోయారు. ఓ డివిజన్ అధికారిణి ఉన్న ఆమెకు ఆ తర్వాత సాంఘిక సంక్షేమ శాఖ డిడిగా (ఎఫ్ ఏసి) నియమిస్తూ రెండు నెలల కింద జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత మే 22వ తేదీన ఆ అధికారిణికి జిల్లా అధికారిగా పదోన్నతి కల్పిస్తూ పక్క జిల్లాకు బదిలీ చేశారు. అయితే ఆ అధికారిణి ఉత్తర్వులు వచ్చిన రిలీవ్ కాకుండా... కేవలం వార్డెన్లు, నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలలో భారీగా వసూలు చేసుకోవడం కోసమే... ఈనెల 31 వరకు ఇక్కడ కొనసాగుతూ... బదిలీలన్ని పూర్తి చేసి... అదే రోజు రిలీవై... జూన్ 2 పక్క జిల్లా అధికారిణిగా బాధ్యతలు చేపట్టినట్టు సమాచారం. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వార్డెన్లు, నాలుగు తరగతి ఉద్యోగుల బదిలీలలో ఓ డివిజనల్ అధికారి , ఓ సూపర్డెంట్ కీలకంగా వ్యవహరించి... బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులతో ముందస్తుగానే మాట్లాడుకుని... డబ్బులు ఇచ్చిన వారికి ఎవరెవరు, ఏ ఏ స్థానాలు అప్పన్న ఇచ్చారు, ఎక్కడికి బదిలీ చేయాలి.. ఇవ్వని వారికి ఎక్కడికి బదిలీ చేయాలి... అన్ని ముందస్తు ప్లానింగ్ ప్రకారం సిద్ధం చేసుకుని.. ఆ తర్వాత కౌన్సిలింగ్ లో స్థానాలు కేటాయించారు. ఆ తర్వాత వసూలు చేసుకున్న మొత్తంలో... వాటాలు పంచుకొని.. ఆ తర్వాత వారు కూడా బదిలీలకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఇద్దరే గత ఏడాది జరిగిన వెల్ఫేర్ అసిస్టెంట్ బదిలీల్లో కూడా భారీగా ముడుపులు వసూలు చేసుకుని.. అర్హులకు అన్యాయం చేసినట్లు సమాచారం. బదిలీలలో వసూలు చేసిన మొత్తంలో ఆయా సెక్షన్ ఉద్యోగులు కూడా వాటాలున్నట్లు సమాచారం. వార్డెన్లు, నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీల వసూళ్ల అక్రమాలపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ లు స్పందించి ప్రత్యేక అధికారిని నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తే.... అవినీతి అక్రమాలు వెలుగులోకి రానున్నాయి.

# ప్లానింగ్‌లో రీ“ఛార్జ్ షీట్స్”!!

మొదటి పేజీ తరువాయి

చూపిస్తూ పలుకుబడి ఉన్న వారిని వదిలేస్తూ మధ్యతరగతి ఎలాంటి రాజకీయ మద్దతు లేని వారిని టార్గెట్ చేస్తూ అక్రమ వసుళ్ల పర్వం సాగిస్తున్నారన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### బాగా భోంచేసి చేతులు కడుక్కున్నట్లుగా..!

అనంతపురం నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగంలో కొత్త ట్రెండు నడుస్తున్నది. మొదట్లో వీరే అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తూ అప్పట్లో ఆ విధంగా వసూళ్లు చేసుకున్నారు. అందులో భాగమే విచ్చలవిడిగా అనధికారిక సెల్లార్ల ప్రోత్సహింపు, ఎలాంటి సెట్ బ్యాక్స్ డీవియేషన్ లేకుండా అదనపు నిర్మాణాలు ఏర్పాటు, 14% పన్ను చెల్లించాల్సిన చోట ఆ భవన యాజమానులతో కాసులకు కక్కుర్తి పడి భారీగా పలువురు అధికారులు పాలకులు వెనకేసుకున్నారు. మళ్లీ ఇప్పుడు అదంతా సరిపోదు అన్నట్లు గా మళ్లీ సరికొత్తగా అప్పట్లో బాగా భోంచేసిన ఆ అనధికారిక కట్టడాలపై చర్యలు తీసుకుంటున్నాం అన్నట్లుగా ఛార్జ్ షీట్స్ తో ( కోర్టు నుండి సమన్లు పంపిస్తూ ) చేతులు కడుక్కుంటున్నారట. ఇది వినడానికి కాసింత ఆశ్చర్యకరంగా ఉన్నప్పటికీ అదే నిజం ఈ ప్లానింగ్ అధికారుల వల్ల ప్రభుత్వానికి ఏమైనా ఇప్పటివరకు లాభం చేకూరిందా అంటే. వస్తుంది వస్తుంది ఓ 100 కోట్ల ఆదాయం అన్నట్లు మళ్లీ అదే బూచి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి చూపుతూ ఇక్కడ కూడా మళ్లీ భారీ అక్రమ వసూళ్లకు తెర లేపారని తెలిసింది. ప్రభుత్వం మారి ఏడాది దాటిన 254 ఛార్జ్ షీట్స్ ఫైల్స్ లో కలవారిని తప్పిస్తూ అదే వైసిపి లాయర్ తో అదే అక్రమ వసూళ్ల దూకుడు వారంతా తప్పు చేశారట వీరంతా తప్పు చేయలేదట. తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లుగా అనంతపురం ప్లానింగ్ అధికారుల పనితీరు తయారైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న గత వైసిపి లాయర్ ఉమాపతినే పట్టుకొని వైసిపి నేతలు చెప్పినట్లుగా అధికారులు ప్రకటించిన 254 ఛార్జ్ షీట్లలోనూ బాహాటంగానే కొందరి పేర్లను తప్పిస్తూ మరికొందరితో సెటిల్మెంట్ పర్వానికి తెర లేపారని తెలిసింది. కోర్టు ద్వారా ఒక్కొక్క బిల్డింగుకు ఆ వైసిపి లాయర్ వేసిన పెనాల్టీ ఎవరైనా చూస్తే కళ్ళు తిరిగి బైర్లు కమ్మాల్సిందే. ఒక్కో బిల్డింగ్ కి ఒక్కొక్క రకంగా నిబంధనలు అతిక్రమించారంటా రూ.30 లక్షలు, 50 లక్షలు, 80 లక్షలు, కొన్నింటికి అయితే కోటి రూపాయలు కూడా దాటించారని తెలుస్తోంది. అయితే ప్రభుత్వానికి ఈ చార్జ్ షీట్ల వల్ల ఈ ఏడాదిలో ఎంత లాభం వచ్చింది అన్నది మాత్రం మీడియాకు కూడా ప్రకటించని రహస్యంగా అధికారులు భావిస్తున్నారు.

### మాకు సమయం కావాలిగా చూస్తాం.. చేస్తాం : కమిషనర్

ఈ ఛార్జ్ షీట్స్ పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్ల దందా పై నగరపాలక కమిషనర్ ను “మేజర్ న్యూస్” వివరణ కోరగా ఇంకా లిస్టు తయారు కాలేదని టైప్ చేస్తున్నామని, ప్లానింగ్ లో సిబ్బంది కొరత ఉందని, అన్ని ప్రభుత్వ నిబంధనల మేరకే చేస్తామని చెప్పారు. (కానీ ఆధారాలతో పాటు బహిర్గతం చేసిన అనధికారిక భవంతులపై చర్యలు లేకపోగా నేటికీ ఆ భవంతులు యదేచ్ఛగా నిర్మాణాలు సాగుతూ ఉండడం విశేషం.)

### ఖచ్చితంగా చర్యలు ఉంటాయి

### – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

నిజంగా అనంతపురం నగరపాలక సంస్థలో ఆ విధంగా జరుగుతుంటే కచ్చితంగా విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని “మేజర్ న్యూస్” అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. గతంలో జరిగిన అనధికారిక కట్టడాల ప్రోత్సహింపుకు సంబంధించిన అధికారులపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని త్వరలో వారందరిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం తీసుకునే చర్యల ఆధారంగానే ఇప్పటి ప్లానింగ్ అధికారులకు భయం పుట్టి తప్పులు చేసేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ అన్నారు. తాను సైతం తన వంతుగా విచారించి నిజమని తెలిస్తే చర్యలకు ఆదేశిస్తామన్నారు.

# కూటమి ప్రభుత్వం విజయోత్సవ ర్యాలీ

## – ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం గత 2024ఎన్నికల్లో జూన్ 4న ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఘనవిజయం సాధించింది.అందులో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి 27,731 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బుధవారం జూన్ 4 ను పురస్కరించుకొని కూటమి ప్రభుత్వ%శ్% విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పట్టణంలోని కొత్త కూరగాయలు మార్కెట్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి టిడిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు, జెసి అభిమానులు తో కలిసి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా జెసి నివాసం వరకు బాణా సంచాలు కాలుస్తూ పెద్ద ఎత్తున భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గత ఐదేళ్ల దుష్ట వైసీపీ రాక్షస పాలనకు విముక్తి పలికి నేడు జూన్ 4న కూటమి ప్రభుత్వానికి స్వాగతం పలికిన రోజు అన్నారు. అలాగే నన్ను ఎంతో ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించిన నా తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వారి నమ్మకాన్ని నియోజకవర్గ అభివృద్ధితో ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్, జెసి అభిమానులు వారి సంఖ్యలో పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనపై సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైసీపీ విముక్తి పాలనకు విముక్తి పొంది... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది సుపరిపాలనపై..... బుధవారం అనంతపురం రూరల్ మండలం టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక పాపంపేటలోని జుడియో షాపింగ్ మాల్ వద్ద టిడిపి ,జనసేన నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి... రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి ,సంక్షేమం లక్ష్యంగా అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలో శక్తి యాప్‌పై అవగాహన...



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం జిల్లాలోని కళాశాలలు ప్రధాన జన సంచార ప్రదేశాలలో శక్తి యాప్ పై శక్తి టీం బృందాలు అవగాహన కల్పిస్తున్నారు. మహిళా డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణలో శక్తి బృందాలు కళాశాలలో విద్యార్థులకు, రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ,ముఖ్యమైన ప్రదేశాలలో ముమ్మరంగా పర్యటిస్తూ మహిళలు బాలికలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. మహిళల భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, దాని ద్వారా అందించే సేవలు, నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన చేపట్టారు. శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 గురించి అవగాహన తెలియజేశారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ (లేదా) నార్మల్ కాల్ (లేదా) మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయని, వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందని అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్నారు

## వికసిత్ కృషి అభియాన్ కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని సచివాలయం-1,ఎం అగ్రహారం రైతు సేవా కేంద్రం యందు మండల వ్యవసాయ అధికారిని భారతి ఆధ్వర్యంలో బుధవారం రైతన్న లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శాస్త్రవేత్తలు మాధవి. మంజునాథ్, నజురుద్దీన్, ఎడిఏ లు సనావుల్లా, సత్యనారాయణ హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారిని భారతి మాట్లాడుతూ పంటల పెట్టుబడి విపరీతంగా పెరుగుతూ ఉండడంతో రైతన్నలు సాగు చేయడం గణనీయంగా తగ్గుతుందని, తిండి గింజలు పండించే రైతులు శాస్త్రవేత్తలు సందేశాలను, సమ స్యలను సమగ్రంగా వివరించి వాటి పరిష్కారానికి తగు సలహాలను అందిం చేందుకే వికసిత్ కృషి అనే ఈ కార్యక్రమం ద్వారా మీ ముందుకు రావడం జరిగిందన్నారు. వేరుశనగ, పంటలు కంది, ఆముదం (ఐసిహెచ్ -5) విత్తనాలు సాగు చేస్తే 6 క్వింటాల్ వరకు దిగుబడి లభిస్తుందన్నారు. అనంతరం రైతులకు పలు సమస్యల పట్ల వివరణాత్మకంగా శాస్త్రవేత్తలు తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6న లలిత కళా పరిషత్‌లో వినాయక విగ్రహ ప్రతిష్టాపన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల ఆరవ తేదీన శుక్రవారం ఉదయం 6 గంటలకు అనంతపురం లలిత కళా పరిషత్‌లో వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఎల్ కె పి కార్యదర్శి లాయర్ పద్మజ తెలిపారు. ఐదవ తేదీ సాయంత్రం 6గంటల నుండి హోమం ప్రారంభమవుతుందన్నారు. శుక్రవారం పలు పూజ కార్యక్రమాల అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్కేపి సభ్యులు కళాకారులు అందరూ హాజరు కావాలని కార్యదర్శి లాయర్ పద్మజ కోరారు.

## యోగా దినోత్సవం కోసం స్థలాలు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షిలో యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ జరిగే జిల్లాస్థాయి యోగా దినోత్సవ కోసం బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణం, దేవాలయం ముందు భాగంలో వున్న పార్కులు, నంది విగ్రహం ప్రాంతాలను పరిశీలించారు. వీటిలో అనువైన ప్రాంతం ను గుర్తించ దానికి జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహామూర్తి, డిప్యూటీ తహసిల్దార్ కుమార్ స్వామి రెడ్డి విఆర్ఓ రమేష్, ఏఎస్సై షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.



### రాష్ట్రంలో కానరాని అభివృద్ధి, సంక్షేమం

# వైఎస్సార్సీపీ సానుభూతిపరులపై రెడ్‌బుక్ రాజ్యాంగం

- గతంలో పిల్లనిచ్చిన మామకు , నేడు ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు..
- నమ్మి ఓటేసిన ప్రజలను వంచించడమే చంద్రబాబు నైజం..
- వెన్నుపోటు దినోత్సవ ర్యాలీలో వైఎస్సార్సీపీ నాయకుల ధ్వజం..



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని, అభివృద్ధి సంక్షేమం గాలికొదిలి, వైఎస్సార్సీపీ సానుభూతి పరులపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడంలో నిమఘ్నం అయ్యాడని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి టీడీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయినా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడంతో వైఎస్సార్సీపీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం పట్టణంలో వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వందలాదిగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ శ్రేణులతో కలిసి స్థానిక వినాయక సర్కిల్ నుండి పాత బస్టాండ్, లక్ష్మీబజార్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు నియోజకవర్గ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ర్యాలీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహించిన సమావేశంలో వారు కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కూటమి ఏడాది పాలనలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కక్షసాధింపు చర్యలు తప్ప ఒరగబెట్టిందేమీ లేదని ఆరోపించారు. 1994లో మామకు వెన్నుపోటు పొడిచి పార్టీని ,అధికారాన్ని చేజిక్కించుకున్న చంద్రబాబు, ఆ తరువాత అధికారం చేపట్టిన ప్రతిసారీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచాడే గాని ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయలేదని విమర్శించారు. సూపర్ సిక్స్ అంటూ ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి అధికార పగ్గాలు చేపట్టిన చంద్ర బాబు లో వెన్నుపోటు గుణాలు పోలేదని, అందుకే చంద్రబాబును 420 అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ పాలనలో క్యాలెండర్ ప్రకారం పథకాలు అందేవని, అన్నం పెట్టిన చేయిని నరుక్కుని, తినే అన్నంలో మట్టికొట్టేవారిని ఎన్నుకున్నామని ప్రజలే బాధ పడుతున్నారని తెలిపారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? జగన్ ను మళ్లీ ఎప్పుడు గెలిపించుకుందామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే కాలంలో వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే ... తప్పు చేసిన ఏ అధికారిని, నాయకుడిని వదిలే ప్రశక్తే లేదని వారు హెచ్చరించారు. అనంతరం ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలపై తహసీల్దార్ నాగరాజుకు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, మార్కెట్ కమిటీ మాజీ చేర్పర్సన్ కె.ఉషారాణి, మున్సిపల్ మాజీ చేర్మెన్ ఉపేంద్రరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజినేయులు, కాంతారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, రామాంజినేయులు, బ్రహ్మానందరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చౌక దుకాణంలో నిల్వ ఉన్న స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న

# సరుకుల పరిమాణంలో తేడాలు ఉంటే చర్యలు తీసుకుంటాం

- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : చౌక దుకాణంలో నిల్వ ఉన్న స్టాక్ రిజిస్టర్ లో ఉన్న సరుకుల పరిమాణంలో ఎటువంటి తేడాలు ఉండరాదని, తేడాలు ఉంటే చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట పరిధిలో ఉన్న చౌక ధరల దుకాణం నెంబర్ 54, 57 లను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అక్కడ ఉన్న కార్డుదారులతో ప్రభుత్వము అందిస్తున్న నిత్యావసర సరుకుల నాణ్యత ఎలా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. అలాగే చౌక ధరల దుకాణదారులు సమయానికి అనుగుణంగా దుకాణాలను తెరిచి ఉంచుతున్నారా లేదా అను విషయం మీద విచారణ చేయగా, కార్డుదారులు సమయానుసారంగా దుకాణములు తెరిచి ఉంచడం జరుగుతోందని తెలియజేశారు. తూకములలో ఏమైనా తేడాలు ఉంటే తెలపాలనగా, తూకంలో కరెక్ట్ గా ఉన్నవని, అదనపు చార్జీలు వసూలు చేయడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ షాపు డీలర్లు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక దుకాణాలను ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు నుంచి 8 గంటల వరకు తెరిచి ఉంచాలన్నారు. అలాగే 65 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి వారి ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులను అందజేయాలని ఆదేశించారు. ఎప్పి షాపు తనిఖీ నిర్వహించినప్పుడు చౌక దుకాణం నెంబర్ 54 మరియు 57 నందు సరుకు నిల్వలలో తేడాలు ఉండడం తో 6ఏ కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదుచేయమని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో చౌక దుకాణం నెంబర్ 54 మరియు 57 డీలర్లపై 6ఏ కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేశ్వర్లు, ఏ.యస్.ఓ. జగన్ మోహన్ రావు, సి.యస్.డీటీ. రామకృష్ణ ప్రశాంత్ బాబు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ - 6 పథకాలను అమలు పరచాలి

- వైసిపి భారీ ర్యాలీ.. తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం "సూపర్-6" పథకాలతో ఆంధ్రరాష్ట్ర ప్రజలను కూటమి సర్కార్ అమలు పరచడంలో విఫలం అయిందని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని నిరసనగా హిందూపురం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ ఆధ్వర్యంలో (వెన్నుపోటు దినం) కార్యక్రమంలో భాగంగా బుధవారం అంబేద్కర్ సర్కిల్ నుండి సద్భావన్ సర్కిల్ మీదుగా భారీ ఎత్తున వైసిపి నాయకులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దీపిక వేణు రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పాటు అయినా కూడా సూపర్-6 పథకాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదనీ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లేదు, తల్లికి వందనం దుమ్మా ఉచిత గ్యాస్ సిలిండర్ దుమ్మా ఇలా ఇచ్చిన హామీలు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం శూన్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌలూరు మధుమతి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అనుబంధ విభాగ నాయకులు, మండల కన్వీనర్లు, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగం నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మించి వంచించడం చంద్రబాబు నైజం

**- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలను నమ్మించి వంచించడం చంద్రబాబు నాయుడు యొక్క నైజం అని, రాజకీయ చరిత్రలోనే చంద్రబాబు పరిపాలన రాష్ట్ర ప్రజలకు తెలుసునని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ పిలుపుమేరకు వెన్నుపోటు దినమును వారు ధర్మవరం పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వందల సంఖ్యలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ కేతిరెడ్డి ప్రభుత్వాన్ని గూర్చి వారు మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలు అమలు చేయకపోవడాన్ని వారు తీవ్రంగా నిరసించారు అందుకే వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు స్పష్టం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు కూడా నిర్వహించారు. ఎన్నికలకు ముందు 143 హామీలు సూపర్ సిక్స్ వంటి ప్రధాన హామీలు ఇచ్చిన చంద్రబాబు పవన్ కల్యాణ్ అధికారం వచ్చాక కనీసం ఒక్క హామీలు కూడా అమలు చేయకపోవడం దారుణం అని మండిపడ్డారు. ఉచిత బస్సు, నెలకు 15 వేల రూపాయలు ఏమయ్యా అని వారు ప్రశ్నించారు. అన్ని వర్గాలకు నరకం చూపించే విధంగా కూటమి ప్రభుత్వ పాలన జరుగుతోందని తెలిపారు. రెడ్ బుక్కు రాజ్యాంగమును అమలు చేసి అమాయకులను జైల్లో పెట్టి కేసులు పెట్టి నరకయాతనకు గురి చేసే విధంగా దుర్మార్గపు పాలన కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటాలు ఆపేది లేదని వారు తెలిపారు. నిరసన కార్యక్రమంలో వందలాదిమంది వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే అద్భుతమైన పరిపాలన

**-జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధు**



**ధర్మవరం మేజర్ న్యూస్:**రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. సుపరిపాలన మొదలై అధినేత... దుర్మార్గపు అంతమై ఏడాదైనా సందర్భంగా జనసేన పార్టీ, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ పాలన మేరకు...చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయం వద్దసంక్రాంతిని తలపించే విధంగా ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ ముగ్గుల పోటీలను జడ్జిలుగా దుత్తలూరి కమల బాలాజీ, దుత్తలూరి అనిత సారథి, రామ లాలిత్యాల పరవేక్షించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలైన సునీతకు ప్రథమ బహుమతి కింద 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి కింద నవ్య రెడ్డి, హస్నిలకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు, తృతీయ బహుమతి కింద తేజస్విని, పద్మజ, మమత, లక్ష్మీదేవి లకు 1000 రూపాయలు చొప్పున బహుమతులను అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సిలేషన్ బహుమతులు అందజేశారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయింది. గత ఐదేళ్లలో జగన్ పాలన వల్ల10 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయింది. ఐదేళ్లలో ఏదో ఘనకార్యం సాధించినట్టు కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి జరగనట్టు వైసిపి వెన్నుపోటు అనే కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ్ కుమార్, నాయకులు డిష్ రాజు, సుధాకర్ రెడ్డి, సరితాల భాష, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# గొడ్డలి పోటు, వెన్నుపోటులపై సర్వహక్కులు జగన్‌కే..

**తెదేపాతోనే సామాజిక న్యాయం సాధ్యం**

**నీ అవినీతిపై కళ్యాణదుర్గంలో చర్చిద్దామా ఉషశ్రీ**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మీరు వెన్ను పోటు దినం అంటుంటే ప్రజలు మీ నుండి విమోచన దినం అటున్నారు, అయినా వారిపై గొడ్డపోటు వేయడంలో నమ్మిన వారిని వెన్ను పోటు వేయడంలో సర్వహక్కులు జగన్ మోహనరెడ్డి కే చెందుతాయని తెదేపా నాయకులు అన్నారు. మంగళవారం మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మంత్రి సవితమ్మ పై చేసిన విమర్శలపై తేదీపా నాయకులు స్పందించి స్టానిక తెదేపా కార్యాలయం మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతు అవినీతి తప్ప అభివృద్ధి తెలియని ఉషశ్రీ అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తున్న మంత్రి సవితమ్మ పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గంలో కానీ మండలం లో కానీ జరిగిన అభివృద్ధి పనులపై కానీ కళ్యాణదుర్గంలో చేసిన అరాచక అవినీతి పై చర్చకు సిద్ధమాని అయన సవాల్ విసిరారు. ప్రతిపక్షం లో వున్నపుడు అమరావతిని రాజధానిగా అంగీకరించి అధికారం లోనికి రాగానే మూడు రాజధానులు అని భూములు ఇచ్చిన రైతులను వెన్నుపోటు పొడిచినది మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కదా అని స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్ ప్రశ్నించారు. మీరు వెన్నుపోటు దినం అంటుంటే ప్రజలు మాత్రం మీ పాలన నుండి విమోచన దినంగా భావిస్తున్నాను అని నిమ్మల శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ సోమశేఖర్, సర్పంచులు సువర్ణ, అశ్వార్థరెడ్డి, నరసింహ మూర్తి, మాజీ సర్పంచులు నరేష్, నీడిమామిడి ఉత్తమ రెడ్డి, బెల్లల చెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, ఉమర్ ఖాన్, వేణు, అజుము, గిరి భాస్కర్ రెడ్డి, బిజెపి కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనసేన కన్వీనర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రావతి నదిలో

# ఇసుక రవాణాపై తనిఖీలు

**9టిప్పర్ లారీలు, 3 ట్రాక్టర్లపై జరిమానాలు**

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు - ఆర్డీవో మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిత్రావతి నది ఒడ్డున అక్రమ ఇసుక తవ్వకం మరియు అక్రమ రవాణాపై అధికారులు తీవ్ర నిఘా పెట్టారు. ఈ సందర్భంగా ఉదయం, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ఉప్పలపాడు, పిసిరేవు, సీసీరేవు పరిసర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, సాండ్ రీచ్ అనుమతులు ఉన్న ప్రాంతంలో కాకుండా అనుమతులు లేని ప్రాంతలో ఇసుకను తరలిస్తున్న 9 టిప్పర్ లారీలు, 3 ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. ఈ వాహనాలపై భారీ జరిమానాలు విధించబడ్డాయి. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుని, ఇటువంటి చర్యలు పునరావృతమైతే సంబంధిత వాహనాలను జప్తు చేసి, సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పొడిచే పార్టీ వైసిపి



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రజలకు వెన్నుపోటు పొడిచే పార్టీ వైసిపి అని తెదేపా సీనియర్ నాయకులు మాధవ నాయుడు అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి వైసిపి పార్టీ వెన్నుపోటు దినం అనే కార్యక్రమం తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలకు మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. తెదేపా నాయకులు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, నరసింహులు, చంద్రమౌళి, నరహరి, వెంకట్రాంరెడ్డి, మాట్లాడుతూ పోలవరం, అమరావతి రాజధాని రైతులకు, రాష్ట్ర ప్రజలకు, వెన్నుపోటు పొడిచిన ఘనత వైసిపి పార్టీకి దక్కిందని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వైసీపీ పార్టీకి లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు, పుల్లప్ప చౌదరి,చెన్నకేశవులు, చిరంజీవి, అక్బర్, చంద్రశేఖర్, అశ్వత్థ నారాయణ, దాసరి కనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు పాటు నీటి సరఫరా ఉండదు

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు లీకేజ్ ఉన్నందున, వార్నపల్లి నుండి ధర్మవరం వరకు పలుచోట్ల లీకేజీలు ఏర్పడి నీరు వృధాగా పోతున్నందున ఈ నెల 6వ, 7వ తేదీలలో నీటి సరఫరాలు నిలిపి వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పైపులైన్లు మరమ్మత్తుల పనులు పూర్తి చేసి తిరిగి 8 తేదీ నుంచి నీటి సరఫరా చేయబడుతుందని వారు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి విరాళం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్యగుట్టలో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుంది. సందర్భంగా ఆలయ నిర్మాణమునకు పలువురు భక్తాదులు విరాళాలుస్తూ తమభక్తిని చాటుకుంటున్నారు. ఇందులో భాగంగా పట్టణం లోని లోని కోట వీధికి చెందిన పి పరమేష్ 5000 రూపాయలను ఆలయ కమిటీ వారికి అందజేశారు. అనంతరం ఆలయం లో దాత పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు సంకారపు జయ శ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, జయ ప్రకాష్ పాల్గొన్నారు.

## యోగాంధ్ర... 2025 విజయవంతం చేయండి

**-అధికారులతో ఆర్డీఓమహేశ్**



**ధర్మవరం అర్బన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర -2025 విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ మహేశ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ చాంబర్‌లో యోగాంధ్ర-2025 కార్యక్రమం విజయవంతంగా బుధవారం అన్ని ప్రభుత్వశాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 11న ధర్మవరంలో నిర్వహించేయోగాంధ్ర-2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్‌చేతన్, జైంట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు పాల్గొన్నారు.ఈ వాటికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి పలు శాఖలకు సంబంధించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో డి ఎల్ పి ఓ శివకుమారి, మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ, ఆర్డీవో రాణి, ఎంపీడీవో సాయి మనోహర్, ఎంఈఓ లు, సిడిపిఓలు, డి ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.

## వేరుశెనగ విత్తనాల కోసం

## రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ 2025 పంట సీజన్‌కు సంబంధించి, రైతులు కు సబ్సిడీపై కె-6 వేరుశెనగ విత్తనాలను ప్రభుత్వం పంపిణీ కార్యక్రమం చేపట్టనుంది. ఈ పంపిణీ ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల వద్ద ఇస్తారని, అర్హత ఉన్న రైతులు తమ భూమి వివరాలతో పాటు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, సెల్ ఫోన్ తీసుకుని సమీప రైతు సేవా కేంద్రంలో వెంటనే నమోదు చేసుకోవాలని బుధవారం మండల వ్యవసాయాధికారి పెన్నయ్య తెలిపారు. కె-6విత్తన ధర, ఒక క్వింటాల్ 9300రూపాయిలు,సబ్సిడీధర 3,720రూపాయిలు పోగా ఒక క్వింటాల్ కు రైతు చెల్లించాల్సిన నికర ధర 5580రూపాయలు అర్ద ఎకరాకు ఒక బస్తా, ఒక ఎకరం కు రెండు బస్తాలు ఒక ఎకరాకు పైగా ఉంటే మూడు బస్తాల వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేస్తారని ఏవో తెలిపారు.

## అరుణాచలం గిరి ప్రదక్షిణకై ప్రత్యేక బస్సులు

కదిరి, మేజర్ న్యూస్: నెల 11న అరుణాచలం నందు పౌర్ణమి సందర్భంగా జరగబోయే గిరి ప్రదక్షణ లో పాల్గొనేందుకు గాను భక్తుల కోరిక మేరకు కదిరి డిపో నుంచి 11న ఉదయం 10.30 గంటలకు బస్టాండ్ నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు లు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. ఈ బస్సులు మొదట గోల్డెన్ టెంపుల్ ను దర్శించుకుని అరుణాచలం నకు బయలుదేరును. నల్లచెరువు, తనకల్లు, ములకలచెరువు, అంగళ్లలో పాయింట్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. గ్రామాల నుండి 35-40 మంది గ్రామస్తులు ప్రయాణించు చున్న వారి కోసం బస్సును గ్రామానికే పంపడం జరుగుతుంది.సూపర్ లగ్జరీ బస్సు లో చార్జి రూ.1140 లు గా ఉంది. టోల్ గేట్, రిజర్వేషన్ ఛార్జీలు కలిపి టికెట్ ధర నిర్ణయించడం జరిగింది అన్నారు.ఆన్లైన్ లో టిక్కెట్లు లను పొందవచ్చును. సర్వీస్ నెంబర్ 15303.ఫోన్ పే ద్వారా టిక్కెట్లు కొరకు, ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్: 9959225892, 9052537054 లకు ఫోన్ చేసి తెలుసు కోవచ్చు అన్నారు.

## హిందూపురానికి తరలిన వైసిపి నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని ,ఈ చంద్రబాబు ప్రభుత్వం పై నిరసనగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హిందూపురంలో చేపట్టే వెన్నుపోటు కార్యక్రమానికి పాల్గొనేందుకు తరలి వెళ్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ తెలిపారు. వైసీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇంచార్జి దీపికావే ణురెడ్డి ఆధ్వర్యంలో పురంలో నిర్వహించే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం కు లేపాక్షి మండలం నుంచి మండల ప్రజా ప్రతినిధులు, మండల కమిటీ సభ్యులు, నియోజకవర్గం అనుబంధ కమిటీ, వైసిపి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, సీనియర్ నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ బియ్యం, సరుకుల పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని తొమ్మిదవ వార్డు అదేవిధంగా 17వ వార్డు పరిధిలో గల వృద్ధులకు వికలాంగులకు బుధవారం ఇంటి వద్దకే రేషన్ బియ్యం, సరుకులను కూటమి నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వృద్ధులకు అదే విధంగా వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని నాయకులు తెలిపారు. ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరుకుల పంపిణీ పట్ల వృద్ధులు,వికలాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజు, జనసేన నాయకులు వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ నాగేంద్ర, తిమ్మరాజు, ఉమేష్,, ఈశ్వర్ డీలర్, సుబ్రహ్మణ్యం, కట్ట కిషోర్ ప్రణీత్, కెంపన్న పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి




లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో స్థానిక జవహర్ నవో దయ విద్యాలయంలో 2026-2027 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవ త్సరంలో గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువు తున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవ చ్చని తెలిపారు. జూలై 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష డిశంబర్ 13వ తేదిన జరుగుతుందన్నారు. దరఖాస్తులు వెబ్సైట్ www.navodaya.gov.in ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్లో సమస్యలు పరిష్కరించండి

లేపాక్షి మేజర్ న్యూస్:మండలంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సీనియర్ అసిస్టెంట్ వన్నూరప్ప కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అందుబాటులో వార్డెన్ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సందీప్, సాయిరాం, పాల్గొన్నారు.



# ప్రజల్ని మోసం చేసిన నాయకుడు చంద్రబాబు

**- ఏడాది కాలంగా పథకాలు వదిలి ఆర్భాటాలకే పరిమితం - ప్రజలు గమనిస్తున్నారు.. తిరిగి ఇంటికి పంపిస్తారు**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి లో చేతన్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు చంద్రబాబు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. రాష్ట్రంలో సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాయ మాటలు, వెన్నుపోటు హామీల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ప్రతి రోజు మోసం చేస్తూ వెన్నుపోటుకు గురి చేసినట్లు ఆరోపించారు. నాయకునిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతాడని లేపాక్షి వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ కన్వీనర్ నారాయణ స్వామి, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు విమర్శించారు. ఏడాది కాలంగా రాష్ట్ర ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని సూపర్ సిక్స్ ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటూ రెండు కళ్ళకు నాలుగు కళ్లా కళ్ళజోడుని ఉంచి పథకాల కోసం వేచి చూడడం వాస్త వం కాదా? రైతన్న లు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అంతే కాకుండా ఏడాది కాలంలో ఇంత వరకు అమ్మ ఒడి, ఉచిత బస్సు ప్రయాణం, కార్పొరేషన్లలో రుణ సదుపాయాలు కల్పించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్క డ చూసినా ప్రజల సమస్యలపై ప్రశ్ని స్తున్న నేతలని అక్రమ కేసులు బనాయించి వేధించడం జరుగుతుందన్నారు. దౌర్జన్యాలకు, అక్రమాలకు తెలుగు దేశం ప్రభుత్వం అండగా నిలుస్తోందని విమర్శించారు. ఈ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటులో ఉన్నారని, స్థానిక ఎన్నికల్లో ప్రజలే విజేతలుగా ప్రజల చేతిలో ఈ ప్రభుత్వానికి భంగపాటు తప్పద న్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుంద న్నారు. ప్రజలను మోసం చేసి దక్కించుకున్న అధికారాన్ని తిరిగి ప్రజలే ఇంటికి పంపుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీ టీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

**- వైయస్సార్సీపి ప్రభుత్వంలో పేద ప్రజలకు పెద్దపీట**

**- కూటమి ప్రభుత్వం లో వైఎస్ఆర్సిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలు.**

**- వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప**



**మడకశిర మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక పట్టణంలో బుధవారం వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్ప ఆధ్వర్యంలో నాయకులు భారీ ర్యాలీని నిర్వహించారు. తొలుతగా నాయకులు దివంగత నేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్ నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలను చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నియోజకవర్గం సమన్వయ కర్త మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర పాలన పూర్తి అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమకేసులను బనాయించి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స హామీలను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ప్రస్తుతం ఎన్ని అడ్డంకులు ఎదురైన వైసీపీ కార్యకర్తల మనోబలాన్ని దెబ్బతీయడం ఎవరి తరం కాదన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడేవారు కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కరుణాకర్ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి అనంతరాజు,రాష్ట్ర వక్కలిగా అనుబంధం విభాగాల రంగే గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి, జిల్లా కార్యదర్శి జీబీ శివకుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కురుబ శేషాద్రి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు శివన్న, పబ్లిక్ వింగ్ అధ్యక్షులు సికిందర్,క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ,మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్, ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షులు వసీం బేగ్, ఎక్స్క్యూటివ్ మెంబర్ నరేష్ రెడ్డి. మండల సర్పంచ్ అశ్వాత్థ , నాయకులు కల్లుమర్రి శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయపద్మా హనుమంత్, ఎంపీటీసీ జయరాం, సర్పంచ్ కరియన్న, లక్ష్మీనారాయణ, అంజలి, గోపి, నాగభూషణ రెడ్డి, నగేష్, నారాయణ స్వామి, దివాకర్, తిమ్మారెడ్డి, మంజు,మరువపల్లి రుద్రప్ప, దాసు,ఎంపీటీసీ గోపాల్ నాయక్, ధనుంజయ, సుల్తాన్, మంజు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల నిరసన..




కదిరి రూరల్, మేజర్ న్యూస్ : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కదిరి పట్టణంలో వైసిపి నాయకులు వెన్నుపోటు దినం అంటూ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఆపై తాసిల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు మునుపు బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ పేరుతో సూపర్ సిక్స్ హామీలు అంటూ అధికారంలోకి వచ్చారన్నారు. ఏడాది కాలం అవుతున్న ఒక పథకం అమలు చేయలేదని, బాబు పాలనలో మోసాలు, అరాచకాలు, అన్యాయాలకు పాల్పడుతున్నా రని నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షుడు బబ్జాన్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషా, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి, వెన్నపూస అరవింద రెడ్డి, హిందూపురం పార్లమెంటు పరిశీలకుడు రమేష్ రెడ్డి, లీగల్ సెల్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, ప్రణీత్ కుమార్ రెడ్డి, మండలాల కన్వీనర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడు పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ, పూల బొకేలు అందజేసి దుశాల్వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎన్.బి.కె ఫాన్స్ , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులకు, ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడు కృతజ్ఞతలు తెలిపారు.



# 9న రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

**- విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**- అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నారని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న




నేపథ్యంలో, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ ని సర్వం సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవానికి ఐదు రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో అడ్మిన్ బిల్డింగ్ లో ఆర్.అండ్.బి నుంచి ఇంచార్జ్ అధికారుల ను నియమించి అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ లో క్లీనింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ పనులు, అవసరం మేరకు ఫర్నిచర్ ఏర్పాటు చేయడం వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవనంలో ఉన్న మెటీరియల్ ని ఉపయోగించుకోవాలని, అవసరమైన మెటీరియల్ ని తీసుకురావాలన్నారు. ఆయా శాఖల అధికారులు అన్ని పనులను దగ్గరుండి సమానంగా చేపట్టాల న్నారు. అడ్మిన్ బిల్డింగ్ ముందు భాగాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జేఎన్టీయూ సిబ్బంది భానుమూర్తి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అసాంఘిక కార్యకలాపాలకు నిలయం**

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి..!

**- చోద్యం చూస్తున్న సెక్యూరిటీ సిబ్బంది - చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలే.. - యథేచ్ఛగా మద్యం సేవనం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా, విచ్చల విడిగా మద్యం సేవించేందుకు కేంద్రంగా దర్శనమిస్తోంది. అధికారులు తమ కార్యాలయాలను వదిలి రాక సెక్యూరిటీ సిబ్బంది ఇష్టానుసారమైన వ్యవహారంతో పరిస్థితి రోజురోజుకు దౌర్భాగ్యంగా మారింది. కనీస చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాల నిలయంగా మారిందని రోగులు వారి సహాయకులు తీవ్రంగా విమర్శిస్తు న్నారు. ప్రధానంగా ఇక్కడ మద్యం సేవించడం ధూమపానం చేయడం వంటివి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు లేవు. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏ మూల చూసిన నిత్యం మద్యం బాటిళ్లు ధూమపానానికి సంబంధించిన సిగరెట్లు బీడీలు దర్శనమిస్తున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారని దాంతో ఈ పరిస్థితి దాపురించిందని విమర్శిస్తున్నారు.






### కార్యాలయాలను వదలని అధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రెసిడెన్షియల్ గా ఉండి విధులు నిర్వహించాల్సిన ఆర్ఎంవోలు కేవలం సంతకాలకు మాత్రమే పరిమితమయ్యారు. జనరల్ డ్యూటీ గా వ్యవహరిస్తూ 11 గంటలకు రావడం ఒంటిగంటకు వెళ్ళిపోవడం ఆసుపత్రి వ్యవహారాలు పూర్తిగా వదిలేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం అందుబాటులో ఉంటూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఎప్పటికప్పుడు ఆరా తీయాల్సిన అధికార యంత్రాంగం కేవలం ఆయా ముఖ్య అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రమే దర్శనమిస్తుంటారని విమర్శలు వెల్లువెతతు న్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి ఇటు పాలనా పరంగా అటు వైద్యసేవల పరంగా పూర్తి బాధ్యతను స్వీకరించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లను నిర్వహించి ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా భ్రష్టు పట్టిన నేపథ్యంలో వాటిని గాడిలో పెట్టాల్సిన అధికారులు కేవలం తమ కార్యాలయాల అందచందాలను తీర్చిదిద్దుకోవడంలో సిద్ధహస్తులుగా మారారు. ప్రజా సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ తమ విలాసాలకు వాడుకుంటున్నారని విమర్శిస్తున్నారు.

### సెక్యూరిటీ సిబ్బంది వ్యవహారం అధోగతి...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతినెల 25 నిధులను వెచ్చించి అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి మించి సెక్యూరిటీ సిబ్బందిని నియమించామని కలరింగ్ ఇచ్చుకుంటున్న అధికార యంత్రాంగం ఇక్కడ జరిగే దౌర్భాగ్యమైన పరిస్థితికి కనీస జవాబు చెప్పలేని పరిస్థితి నెలకొంది. సెక్యూరిటీ సిబ్బందికి సూపర్వైజర్లు వారిపై మేనేజర్లు ఇతర అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సిన బాధ్యతలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఆసుపత్రి వ్యవహారాలలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న వారికి బాడీగార్డులుగా విధులు నిర్వహిస్తున్నారు తప్ప ఆసుపత్రిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడంలో అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న చోరీలను నివారించడంలో పూర్తిగా విఫలమయ్యారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వారిని వెనుకేసుకుని రావడం వెంటబెట్టుకొని బయటకి వెళ్లడం తప్ప వారు ఆసుపత్రి పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న సాంఘిక కార్యకలాపాలకు చరమగీతం పాడాలని కోరుతున్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో యోగ నిర్వాకులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జూన్ 21వ తేదీన జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖ అధికారులు, యోగా నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం స్థానిక ఎంజీఎం మైదానంలో ఘనంగా నిర్వహించుటకు ఎంజీఎం మైదానంను పరిశీలించారు. ఈ సందర్భంగా వేల మందితో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి యోగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో అసోసియేషన్, ఫ్లవర్ అసోసియేషన్, సుంకం అసోసియేషన్, ఐసిడిఎస్ సిబ్బంది, శ్రీ బాలాజీ డిగ్రీ కళాశాల సిబ్బంది, మునిసిపల్ అధికారులు యోగా సెంటర్ శిక్షకులు, పెన్షనర్ అసోసియేషన్ పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, హిందూపురం టౌన్




# మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభం

**- సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట**

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దన్నవారిపల్లె పంచాయతీ లో బుధవారం మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సైతం అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనన్ని సమస్యలను అక్కడే ఉన్న అధికారులకు చెప్పి పరిష్కారం చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభు త్వం అధికారం చేపట్టి ఏడాది కావడంతో ఈ ఏడాది కాలం చేసిన పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ప్రజా తీర్పు ఇచ్చి ఏడాది కావస్తుంటే జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడం విరుద్ధంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసింది వెన్నుపోటు అని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలంలో పించన్లు పెంచి పంపిణీ చేయడం జరిగిందని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుమన్నారు. ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చుడానికి ప్రభుత్వం సిద్ధం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి, ఆగడాలకు ముగింపు పలికిన రోజు జూన్ 4

**-సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం స్వర్ణయుగం.**
**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరంకుశ పాలనకు వారి అవినీతి ఆగడాలకు ప్రజలు ముగింపు పలికి ఇండియా కూటమిని ప్రజలు గద్దెనెక్కించిన రోజు జూన్ నాలుగు ప్రతి ఒక్కరికి గుర్తుండి పోయే రోజుని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణం 31వ వార్డు కు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు మల్లికార్జున తన మిత్రబృందంతో అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు. ఈ సందర్భంగా వారికి ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. 2024 జూన్ 4వ తేదీ రాష్ట్ర ప్రజలు మరియు ధర్మవరం నియోజకవర్గం ప్రజలు చరిత్రలో మరచిపోలేని రోజు. 2024 మే 13న జరిగినఎన్నికల్లో 2024 జూన్ 4వ తేదీ ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పుతో ఎన్డీయే(బీజేపీ, టీడీపీ, జనసేన) కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటికీ సరిగ్గా నేటికీ ఏడాది. ఈ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరియు ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అహంకారానికి, గర్వానికి, పతనానికి, నిజాయితీ పరుడైన సత్యకుమార్ యాదవ్ విజయానికి సంకేతంగా నిలిచింది. కేతిరెడ్డి పేదలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాలను బినామీలకు కట్టబెట్టారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన వాటికి తండ్రి పేరు పెట్టుకునే స్థాయికి దిగజారారు. కేతిరెడ్డిని ప్రజలు తిరస్కరించడమే ధర్మవరం ప్రజాస్వామ్య చైతన్యానికి నిదర్శనం. అలాగే ఈరోజు వైసిపి పార్టీ వారు చేపట్టినటువంటి వెన్నుపోటు దినం చాలా హాస్యాస్పదంగా ఉంది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 2000కు పైగా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, బత్తలపల్లి మండల కేంద్రంలో కొత్త బీసీ బాలికల హాస్టల్ ప్రారంభం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాభివృద్ధితో పాటు ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తాయని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జిల్లా మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**- సాగునీటి జల సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి**



**హిందూపురం మేజర్ న్యూస్:** – రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తూ రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణానది నీటిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి జల సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసినవిలేకర్ల సమావేశంలో బొజ్జ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా, గాలేరు, తెలుగు గంగ ప్రాజెక్టులు ప్రారంభించి37 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ రిజర్వాయర్లు కాలువ పనులు పూర్తి చేసి ఎకరా పొలానికి సాగునీరు అందించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు, పెండింగ్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలంటే 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరమవుతుంది అయితే ఈ పనులు చేయకుండానే గోదావరి పెనకచర్ల ప్రాజెక్టుల ద్వారా రాయల సీమను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం చూస్తే ఆయనలో అనాలోచన ధోరణి అగిపిస్తున్నట్లు తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన కోస్తాంధ్ర అభివృద్ధి చేయాలి ఇందులో అమరావతిని మరింత అభివృద్ధి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు తప్ప రాయలసీమకు అభివృద్ధి చేస్తామన్న ఆలోచన ఏమాత్రం లేదని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జల సాధన సమితి నాయకులు సజ్జపల్లి చిదంబరెడ్డి,రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి,జమీల్ అమానుల్లా ఆదినారాయణ,రాజశేఖర్ రెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక నాయకులు రవి, రమణ,హరి తిప్పే స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే





**హిందూపురం మేజర్ న్యూస్:** – స్థానిక పట్టణం లోని అగ్నిమాపక కేంద్ర ఆవరణలో బుధవారం ఉదయం యోగా డే వేడుకలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కి డి.ఎస్.పి మహేష్, సిఐ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ ,సువర్ణ భారతి కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఉషోదయ, బాలాజీ పాఠశాలల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తోపాటు నగరంలోని అధికారులు ప్రజా నాయకులు , సాధారణ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచే ప్రజలు ప్రెస్ క్లబ్ వద్దకు చేరుకున్నారు. శ్రీ రవిశంకర్ గురూజీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రముఖ యోగా గురువులైన సత్యనారాయణ, వెంకటస్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదు. ముఖ్యంగా జర్నలిస్టులు ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతారు. అందుకే మా ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు అందరూ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించాం. యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు దాసరి శ్రీనివాసులు, రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి ప్రశాంత్ , ట్రెజరర్ పణి భూషణ్, పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, అంజి, దాసప్ప, గిరి, అలిపిర, శివకుమార్, అంజప్ప, రంగనాథ్, నాగేంద్ర ,వేణు విద్యా విహార్ కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు అలీమ్ రియాజ్ ,పెద్ద ఎత్తున యోగాసాధకులు,పుర ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ నిర్వహణలో సమయ పాలన పాటించాలి





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సెక్టర్ మీటింగ్ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి ఏసీడీపీఓ ఎల్లమ్మ సూపర్వైజర్లు అరుణమ్మ, సురేఖ బిపిసి కల్పన పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారి డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ నిర్వహణలో సమయపాలన తప్పక పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సెంట్రల్ నిర్వహించాలని, అలాగే నవ చేతన పుట్టినప్పుడు నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలు, ఆధార్ శీలా మూడు సంవత్సరం 6 సంవత్సరాలలోపు పిల్లలు గుర్తింపు, ప్రతిరోజు పిపి1, పిపి2 కార్యక్రమాలు నిర్వహించాలని, బాల సంజీవని యాప్, పోషణ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు సక్రమంగా పొందుపరచాలని, స్టాక్ ఓబీలు సక్రమంగా చేయాలని, పోషణ ట్రాకర్ లో ఈ కేవైసీ లబ్ధిదారుల పేస్ కన్ఫర్మ్ చేయాలన్నారు టైం టేబుల్ ప్రకారం ప్రీ స్కూల్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని క్యాలెండర్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఏడాది కూటమి పాలన

**జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి సుపరిపాలన అందించారని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసైనికులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, భానుసంచా పేల్చుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుపరిపాలన మొదలై ఏడాది – పీడ విరగడై నేటికీ ఏడాది అనే ప్రత్యేక పోస్టర్లు ప్రజలకి తెలియజేసేలా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు భారతదేశ రాజకీయ చరిత్రలో నిలిచి పోయే రోజని, ఐదేళ్ల వైకాపా అరాచకం పాలనను తరిమికొట్టి, నిరంకుశ పాలనను కొంతమందించి ప్రజలు తమ ఓటు హక్కుతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన రోజని కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన న్యాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజాక్షేత్రంలో దృఢంగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, దశాబ్ద కాలంగా ఎన్నో పోరాటాలు చేసి, మరెన్నో దాష్టీకాలను తట్టుకొని అడ్డుగోడగా నిలిచిన జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తి, వ్యవస్థ లో మార్పు తీసుకురావాలనే జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పానికి, అభివృద్ధే ధ్యేయంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రజలు అండగా నిలిచి చారిత్రాత్మక విజయాన్ని అందించిన రోజు అని గౌతమ్ కుమార్ కీర్తించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉరవకొండ, వజ్రకరూర్, కూడేరు మండల కన్వీనర్లు చంద్రశేఖర్, అచ్చనాల కేశవ్, నరేష్, జన సైనికులు దేవేంద్ర, రమేష్, మణికుమార్, వంశి, అనిల్, బోగేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# బెలుగుప్ప తాండాలో రేషన్ పంపిణీ

**పాల్గొన్న టిడిపి నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప తాండ గ్రామంలో ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన పాత విధానంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి టిడిపి నాయకులు, చంద్ర నాయక్, రూప్ల నాయక్ లాల్య నాయక్ ,స్టోర్ డీలర్లు జయబాయి చేతుల మీదుగా బుధవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. టిడిపి నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యంగా ఎండియు ద్వారా ప్రజలకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయలేదని, ఎండియు వాహనం ద్వారా పంపిణీ 60 శాతం కన్నా ఎక్కువ పంపిణీ జరిగింది లేదన్నారు. అంతేకాక ఎండియు వాహనాన్ని ఒకచోట నిలబెట్టి అందరు అక్కడికి వచ్చి సరుకులు తీసుకొని పోయేవారని, ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి కేశవ్, ఎండియు వ్యవస్థను రద్దుచేసి రేషన్ షాపులు ద్వారా పంపిణీ చేస్తే 100% నిత్యావసర సరుకులు పేదవారికి అందుతాయని, అందువలన పాత వ్యవస్థను మరల తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : రైల్వే పోలీసుల పరిధిలో ఉన్న తాటిచెర్ల గార్లదిన్నె రైల్వే స్టేషన్ల పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడ మృతి చెందిన సంఘటన

బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లుగా స్థానికులు గుర్తించి సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 నుంచి 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించామన్నారు. అతనికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించలేదన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. మరిన్ని వివరాలకు 9441445354 నంబర్కు సంప్రదించాలన్నారు.

## జీతాలు పెంచి... పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

**–జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి గురుకుల పాఠశాలల సెక్యూరిటీ గార్డుల వినతి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సంవత్సరాల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని.... ఆ వేతనాలు కూడా మూడు నెలలకు ఒకసారి ఇస్తే.. ఎలా బతకాలని... మాకు నెలకు కనీస వేతనం రూ.13 వేలు ఇవ్వాలని జిల్లా గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు.. బుధవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో అ శాఖ జిల్లా అధికారి బి. రామాంజనేయులుకు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని ఆరు గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న దాదాపు 18 మంది సెక్యూరిటీ గార్డులకు మార్చి, ఏప్రిల్, మే నెలలో వేతనాలు ఎస్ ఆర్ ఆర్ సెక్యూరిటీ ఏజెన్సీ మాకు ఇవ్వలేదని, వెంటనే పెండింగ్ వేతనాలు మా ఖాతాల్లో జమ చేసేలా చూడాలని వారు కోరారు. అదేవిధంగా ప్రస్తుతం పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, ఇళ్ల బాడుగలు, పిల్లల చదువులతో ప్రస్తుతం మాకు పిఎఫ్ రూ.1400 కట్ చేసుకుని , రూ .8,000 మాత్రమే నెలకు వేతనమిస్తున్నారని, ఈ వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ గార్డులను ఆప్కాస్ లో చేర్చి నెలకు కనీస వేతనం రూ.13,000 ఇచ్చేలా చూడాలని వారు జిల్లా అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు ప్రకాష్, మాణిక్యం, సుబ్రహ్మణ్యం నాయక్, శివ రాముడు, శివకుమార్, రామాంజినప్ప, పాతన్న, బాల తదితరులు పాల్గొన్నారు.

## యోగా, మెడిటేషన్లో పోటీ పరీక్షలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 21వ తేదీన నిర్వ హించే యోగా డే ను పురస్కరించుకుని 35 సంవత్సరాలు పైబడిన వారికి స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో బుదవారం యోగాలో పోటీ పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు. ఇందులో సోలో యోగా, మెడిటేషన్, ప్రాణాయమం, సూర్యనమస్కారం తదితర యోగాలపై పోటీ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో ఒక్కో యోగాలో ప్రతిభ కనబరచిన ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా అడివన్న జన్మదిన వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం బిందునగర్ ప్రశాంతి వృద్ధాశ్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఆడివన్న 45వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు .మండల కూటమి నాయకులు ఆధ్వర్యంలో బుధవారం వృద్ధాశ్రమంలో 80మందికి వృద్ధుల కు అన్నదానం అందించారు. ఈ కార్యక్రమనీకి తిలక్ ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. అనంతరం అడివన్న మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు అనాధ ఆశ్రమంలో జరుపు కోవడం ఎంతో సంతోషకరంగా ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం జన్మదినం జరుపుకోవటం ఇదే మొదటిసారి అన్నారు .ఈ సందర్భంగా తెదేపా జనసేన బీజేపి నాయకులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు అడివన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సోమప్ప గంగాధర్ అశోక్ నారాయణ రెడ్డి ప్రదీప్ రెడ్డి సిద్దరాజు రంగనాథ్ దేవరాజు శివ అశ్వత్త రెడ్డి సోనూ కృష్ణారెడ్డి రుద్రేష్ లచ్చి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం

**– డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి**

అనంతపురం, మేజర్ న్యూస్ : యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునితద్వారా మానసిక ఆరోగ్యం చేకూరు తుందని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి , తెలిపారు. బుధవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యం లో స్థానిక పిటిసి ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చున్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద, ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో



భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 750 మంది యోగా అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎపిడి శైలజ, డివి ఓ రమణ ,పి టి సి ప్రిన్సిపాల్ వాసుదేవన్ , ఏఆర్ డిఎస్ పి నీలకంఠ ,డి టి డబ్ల్యూ ఓ రామాంజినేయులు , ఎస్ఎస్ టి వెల్ఫర్ డి డి కుష్బూ ,డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, , ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్యా నాయక్, డా. భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, విద్యా శాఖ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో బుధవారం బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో తొలుతగా కేకులు కట్ చేసి వృద్ధులకు, అక్కడకు వచ్చిన వారికి నాయకులు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న చంద్రశేఖర్ కు నాయకులు, ఆశ్రమంలోని వృద్ధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎన్ హనుమంతప్ప, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ . గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు, టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు సిఎల్ లింగప్ప, ఆగలి దేవరాజ్. హేమావతి రాజు, మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బరాయుడు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ. నారాయణప్ప. నరసింహప్ప. హనుమంతు. మంజు. నాగరాజ్ .పెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర వాయు కాలుష్యం..
## విద్యార్థుల ఆరోగ్యం సర్వ నాశనం

**– ఇనుప ఖనిజ లోడింగ్, అన్లోడింగ్ పనులు ఆపండి**

**– రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాసిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనారు నాగరాజు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, డి.హీరేహాళ్ మండలం సోమ లాపురం రైల్వే స్టేషన్ యార్డులో ఇనుప ఖనిజ లోడింగ్, అన్లోడింగ్ పనులతో తీవ్రవాయు కాలుష్యం ఏర్పడి, సమీపంలోనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం సర్వ నాశనం అవుతోందని, ఆ ప్రక్రియను ఆపాలంటూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖలు పంపినట్లు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జి చిందనూరు నాగరాజు బుధవారం తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సుమారు 400 మంది పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తు న్నారని, దుమ్ము, దూళి వల్ల పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. అలాగే గ్రామస్థులు కూడా వాయు కాలుష్యం తో ఎన్నో శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడుతు న్నారని పేర్కొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దగా చిన్నారులకు తండ్రిగా, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అధికార పార్టీ నాయకుల అండ ,దండలతో చేస్తున్న ఈ దందా వల్ల ఏర్పడే వాయుకాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.

# నాపై ఆరోపణలు అవాస్తవం...

**– చిట్టిల నిర్వహణ సక్రమంగానే జరుగుతోంది... – జిట్టా రామ్మోహన్ యాదవ్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన లక్ష్మీ దేవి అనే మహిళ తాను చిట్టీల పేరుతో మోసం చేశానని తప్పుడు ఆరోపణలు చేసిందని చిట్టీల నిర్వాహకుడు జిట్టా రామ్మోహన్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. లక్ష్మీ దేవి,అనే మహిళ తనకు వడ్డీ నిమిత్తం ఐదు లక్షలు డబ్బులు ఇచ్చి వాటికి అధిక వడ్డీలు వేస్తూ తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పారు. వడ్డీలకు వడ్డీలు కడుతూ దాదాపు 17 లక్షల వరకు లక్ష్మికి, తన భర్త గంగరాజుకు చెల్లించినట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. అధిక వడ్డీల పేరుతో నిత్యం తనను తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిందని వాపోయారు. దీనిపై జిల్లా ఎస్పీకి వివరణ ఇచ్చానని తెలిపారు. అధిక వడ్డీల పేరుతో తనను ఇబ్బంది పెట్టిన అంశాన్ని



పరిగణలో తీసుకొని పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. తన చిట్టిల నిర్వహణ సక్రమం గానే జరుగుతోందని, తనపై లక్ష్మి దేవి, అనవసరంగా ఆరోపణలు చేసిందన్నారు. తన గురించి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనంత నగరంలోనే తాను ఉండి అందరి డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. లక్ష్మీ చెప్పిన మాటల్లో నిజం లేదని అందరి డబ్బులు చెల్లిస్తానని ఆయన తెలిపారు.

## ఢిల్లీలో జరిగే పర్యావరణ సదస్సుకు అనంత మేయర్‌కు అవకాశం



అనంతపురం, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 జూన్ 5 (గురు వారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీ లో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీమ్ కు అవకాశం దక్కింది. గురువారం ఢిల్లీ లో జరిగే సదస్సులో మేయర్ వసీమ్ పాల్గొంటున్నారు. ప్రధానంగా ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ మీద సదస్సు జరుగుతోంది. నగరాల్లో, పట్టణాల్లో నిర్వహణ లేని చెత్తాచెదారం వల్ల ఎదురయ్యే పర్యావరణ మరియు ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో పాల్గొని వివరించనున్నారు.సమాజంలోని అన్ని రంగాలలో స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ హితాన్ని కోరే పాలనను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో సదస్సు లో పలు తీర్మానాలు చేయనున్నారు. దేశ వ్యాప్తంగా 130 నగరాల్లో అనంతపురం క్రియాశీల భాగస్వామ్యం ఉంది. నిధులతో అనంతపురం లో చేపట్టిన పనులు వాతావరణంలో కొంత మేరకు మార్పులకు అవకాశం ఏర్పడింది.

## ధర్మవరం మచిలీపట్నం రైలును పుట్టపర్తి వరకు పొడిగించండి

**- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను కోరిన ఉద్యోగులు**

అనంతపురం, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ధర్మవరం మచిలీపట్నం వరకు కొనసాగుతున్న రైలును పుట్టపర్తి వరకు పొడిగించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను పుట్టపర్తి జిల్లా ఉద్యోగులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా అనంతపురం నుంచి పుట్టపర్తి కి వెళ్లే ఉద్యోగుల సంఖ్య అధిక సంఖ్యలో ఉండడంతో వారి సౌకర్యార్థం రైలును పొడిగించాలని వారు కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గురుపౌర్ణమి అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం



పరిగి మేజర్ న్యూస్: సేవామందిరం లోని షిర్డీ సాయి మందిరం గురుపౌర్ణమి అభివృద్ధి కార్యక్రమాల కోసం 10 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు శ్రీనివాసులు,రామకృష్ణ కృష్ణారెడ్డి గోపాలరెడ్డి రామశివారెడ్డి , కార్యకర్తలు సంజీవమూర్తి నాగరాజు సాయి మధు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు, పత్తి విత్తనాలు 90% సబ్సీడీతో రైతులకు పంపిణీ చేయాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు మండలంలోని అప్పేచెర్ల గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఏపిరైతుసంఘము అధ్వర్యములో పరిశీలన చేస్తూ ఈ సందర్భంగా ఏపిరైతు సంఘము జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ, తాడిపత్రినియోజకవర్గ వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో రైతులు భూములను దుక్కులు చేసుకొని విత్తనానికి సిద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ కాయలు,మరియు పత్తి విత్తనాలు,ప్రత్యామ్నయవిత్తనాలు వ్యవసాయ శాఖ రైతుసేవాకేంద్రాలలోఅందుబాటులో ఉంచాలనికాలంలో వర్షాలు కురుస్తున్నందున నియోజవర్గపరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించాలని. గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని. విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలి,ఎరువులు,పురుగుమందులుకూడ తొంభైశాతము అందించాలని అకాలవర్షాలవలనరైతులకునష్టపరిహారముఅందించాలి,అన్నదాతసుఖీభవక్రింద రైతులకు 20వేలురూపాయలు అందించాలని రైతుసంఘముగాడిమాండ్ చేస్తున్నారు. ఈకార్యక్రమములో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఆదినారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి ,మరియు నారాయణస్వామి ,లాలు భాష, చెన్నారెడ్డి, ,రైతులు పాల్గొన్నారు

# సంక్రాంతి సంబరం... దీపావళి అంబరం...

**- జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు వేడుకలు...**

**- సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు..**

**- జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి కర్కశ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి కూటమి ప్రభుత్వం ఏర్పడి సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం సంక్రాంతిని తలపించేలా ముగ్గుల పోటీలు.. దీపావళిని మరిపించేలా.. కార్యక్రమాలు నిర్వహించినట్లు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ తెలిపారు. అందులో భాగంగా ఉదయం నారాయణపురం పంచాయతీ ఏ ఎస్ ఆర్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ హాజరయ్యారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి శ్రీదేవికి రూ పదివేలు, రెండవ బహుమతి రూ. 8 వేలు, మూడవ బహుమతి భవిష్య కు రూ 5000, నాలుగో బహుమతి శ్రీవిద్య కు రూ 3000, ఐదవ బహుమతి మనీషా కు 2000, పోటీలో పాల్గొన్న 101 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కిల్లో దీపావళిని మరిపించేలా దీపాలను వెలిగించి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా టీసీ వరుణ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుస్థిర పాలన, సమగ్ర అభివృద్ధి అందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో వైసిపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనంజయ్, ఇంద్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, చోటు, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్, లాల్ స్వామి, వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శులు ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, మంజుల, శరణ్య, నాయకులు ప్రసాద్, హిద్దు, మహేష్ యాదవ్, సోము తదితరులు పాల్గొన్నారు.



# వెన్నుపోటు పొడవడంలో సిద్ధహస్తుడు చంద్రబాబు

**- కూటమి ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత మొదలు**

**- "వెన్నుపోటు దినం" నిరసన ర్యాలీకి భారీగా తరలి వచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.**

**- పసుపు ఆలోచనలతో కాకుండా మంచి బుద్ధితో ప్రజాపాలన చేయండి**

**- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజనాథ్**

బుక్కరాయ సముద్రం(నార్పల)మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన హెచ్చరించడానికి " వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వైఎస్ఆర్సిపి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. వెన్నుపోటు పొడిచడంలో చంద్రబాబును మించిన సిద్ధహస్తుడు ఎవరు లేరని మాజీమంత్రి శైలజానాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన అపద్దపు హామీల మోసాలపై వైయస్సార్సీపి శింగనమల సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో "వెన్నుపోటు దినం" నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. నార్పల మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వైస్సార్సీపీ శ్రేణులతో కలసి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. మహానాడులో శాసనాల పేరుతో మరోసారి పదిని మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు.చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. లోకేష్ మాత్రం మంత్రాగాళ్ల బుక్ పెట్టుకొని రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి వాటికి వైఎస్ఆర్సిపి భయపడదని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజా పాలన చేయాలని సూచించారు. మొట్టమొదటిసారిగా ఏడాది లోపలే ఇంత ఘోరమైన ప్రజా వ్యతిరేక పాలన కూటమి ప్రభుత్వంపై రావడం మీ పాలనకు నిదర్శనం అన్నారు. ఇలానే ఇచ్చిన హామీలు ప్రజలకు ఇవ్వకుండా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తే రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరింత ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు కోరుకోవట్లేదని మరోసారి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజల కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# గో హత్యలు, అక్రమరవాణాను అరికట్టండి

## - అర్బన్, రూరల్ సీఐలకు విన్నవించిన వీహెచ్ పీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: పశుసంరక్షణ చట్టం 1977 ప్రకారం గోహత్య, అక్రమ రవాణా పై నిషేధం ఉన్నప్పటికీ కొంతమంది అన్యమతస్తులు యథేచ్ఛగా గో హత్య, అక్రమరవాణాలకు పాల్పడుతున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా గో హత్యలు, అక్రమ రవాణాలు చేస్తున్న విధానాన్ని అరికట్టాలంటూ విశ్వహిందూ పరిషత్ నాయకులు బుధవారం స్థానిక ఆర్బన్, రూరల్ సీఐలు జయానాయక్, వెంకటరమణలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ నలువైపులా చెకోపోస్టులు ఏర్పాటు చేయాలని, అనధికారికంగా పట్టణాల్లో ఉన్న అన్ని గోవధ శాలలను గుర్తించి మూసివేయాలని, పండుగ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా గోవులను కలిగి ఉండడం, తరలించడాన్ని అడ్డుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీ అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగుండె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

## - తాడిపత్రి నియోజకవర్గ ప్రత్యేక అధికారి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని నివసిస్తున్న యన్ ఈరమ్మ భర్త మారెప్ప వారింటికి వెళ్ళి ఇంటి వద్దనే రేషన్ సరుకులు వస్తున్నాయా అని విచారించి విచారణలో ఈరమ్మ సంతృప్తికరంగా మా ఇంటి వద్దకే రేషన్ డీలర్ వచ్చి నిత్యావసర వస్తువులు ఇస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రేషన్ డీలర్ తమ పరిధి లోని 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటికి వెళ్ళి రేషన్ సరుకులు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఉష రాణి రెవెన్యూ ఇన్స్పెక్టర్ లహరిక పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పిడిఎస్ యూ జిల్లా నాయకులు ఉదయ్ బాబు, సి. ఆనంద్ రాజు, తేజలు బుధవారం జిల్లా డిఆర్ఓ మలోలాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ మరో వారం రోజుల్లో జూనియర్ కళాశాలలో, పాఠశాలలో ప్రారంభం కానున్నాయని, ఈ లోగా వసతి గృహాలలో మరమ్మతులు పనులను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ట్రక్కు పెట్టెలు, ప్లేట్లు, యూనిఫాంలు అందించాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, విద్యార్థులకు మరింత నాణ్యమైన సన్న బియ్యంతో కూడిన పౌష్టిక ఆహారం అందించేలా మెనూ అమలు చేయాలని డిఆర్ఓను వారు కోరారు.

# వృద్ధుడికి తీవ్ర గాయాలు..



పెద్దవడుగూరు. మేజర్ మూస్ మండల పరిధిలోని ముప్పాళ్ళ గుత్తి గ్రామంలో ఇరువురి కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో రంగయ్య అనే వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముప్పాళ్ళ గుత్తి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సమీపంలో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ఓబులయ్య కుమారుడు నరసింహ, అదే గ్రామం అదే కాలనీకి చెందిన లాలెప్ప కూతురు శ్రావణీలు మరికొంతమంది పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఉండగా, నరసింహ అనే బాలుడికి గాయాలు అయ్యాయి దీంతో బాలుడు తన తండ్రికి శ్రావణి అనే బాలిక దొబ్బడంతో తనకు గాయాలు అయ్యాయి అని చెప్పడంతో బాలుడి తండ్రి ఓబులయ్య అతని తమ్ముడు రామచంద్రాలు ఆగ్రహానికి గురి అయి బాలిక శ్రావణి గృహం వద్దకు వెళ్లి ఘర్షణకు దిగారు. దీనితో అక్కడ ఉన్న రంగస్వామి ఓబుల పతి రమేష్ లాలెప్పలు, రంగయ్య ఓబులయ్య ల పై కట్టలతో దాడి చేశారు, ఈ దాడిలో రంగయ్య నరసింహ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు రంగయ్య నరసింహాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

### ప్రజలను నమ్మించి మోసం చేసిన ఘనత

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది

## - కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి- మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నిర్వహించాల్సింది వెన్నుపోటు దినం కాదని, చిన్నాయనను చంపినందుకు గొడ్డలిపోటు దినం అదేవిధంగా కన్నతల్లికి చెల్లికి మోసం చేసిన దినంగా జరుపుకోవాలని గుండుమల తిప్పేస్వామి తెలిపారు. గత 5సం రాలలో వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలను నమ్మబలికి కమిషన్లకు కక్కుర్తి పడి వైయస్సార్ సిపి నాయకులు ధనార్జన ధ్యేయంగా పనిచేశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి లో అట్టడుగు స్థానానికి నిలబెట్టి న జగన్మోహన్ రెడ్డిని ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనకు అంతం కలిగించి రామరాజ్యం లాంటి మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న దినంగా ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో మడకశిర నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం నాయకులు చేయలేదని, 5000 జీతం తీసుకునే స్వీపర్ల నుండి ట్రాన్స్ఫార్మర్లు తీసుకొనే రైతుల వరకు కమిషన్లు తీసుకున్న నాయకులుగా చరిత్రను నిలిచిపోతారన్నారు. గతంలో మడకశిర నియోజకవర్గంలో పరిశ్రమలు, అభివృద్ధి కార్యక్రమాలు, తాగు, సాగునీరు అదేవిధంగా రోడ్ల పరమ్మత్తులు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి ఏ ఒక్క కార్యక్రమం కూడా చేయలేకపోయారన్నారు., ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఒక సంవత్సర కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సహకారంతో నియోజకవర్గంలో ఆర్ అనంతపురం దగ్గర డిఫెన్స్ పరిశ్రమ, బుల్ల సముద్రం దగ్గర 7500 కోట్లతో సోలార్ హబ్, మూత పడిన గార్మెంట్స్ పరిశ్రమ పునః ప్రారంభం , గుడిబండ మండలంలో సోలార్ పార్క్, ఆగలి మండలం గాయత్రి కాలనీలో పరిశ్రమలు, లేపాక్షి మడకశిర మధ్యలో 10 వేల ఎకరాలలో హెచ్ ఏ ఎల్ పరిశ్రమకు సంబంధించి విడిభాగాల పరిశ్రమ ఏర్పాటు, మడకశిర



నియోజకవర్గంలో వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందుగానే బోర్లు వేయించి ప్రజలకు తాగు, సాగునీరు అందించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో సిసి రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, సాగునీటి కోసం పెనుగొండ నుండి మడకశిర కు బైపాస్ కెనాల్ ఏర్పాటు, రాళ్లపల్లి రిజర్వాయర్, అమరాపురం వక్క మార్కెట్, అసంపూర్తిగా నిలబడిన గురుకుల పాఠశాల భవనాల పునర్నిర్మాణం , ఒకేసారి 500 వందల ట్రాన్స్ఫార్మర్లు పెద్ద ఎత్తున రైతులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు..గతంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి చేసిన అవినీతి అక్రమాలు వసూళ్లు గురించి మీ వైసీపీ పార్టీ నాయకులే మీడియా ముఖంగా మాట్లాడిన విషయాలు మరచి పోయావా ఈరలకప్ప, కేవలం నీ సమన్వయకర్త పదవి నిలబెట్టుకోవడం కోసం నువ్వు మాట్లాడుతున్నావు. గత వైసిపి పాలనలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై కేసులు పెట్టిన కూడా భయపడకుండా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన నాయకుని పై నువ్వు పత్రికలో కనిపించడం కోసం ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు, ఈరన్న, రంగే గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ పోరాటంతో బాధితురాలికి న్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ పోరాటంతో సవేరా ఆస్పత్రి యాజమాన్యం దిగివచ్చి బాధితురాలికి రూ.15 వేలు అందజేసినట్లు సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిజిహెచ్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ విభాగంలో సవేరా ఆస్పత్రి మేనేజర్ కిషోర్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ను కలిసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సవేరా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ బాధితురాలు దగ్గర ఐదు వేలు వసూలు చేసినందుకు గాను మూడింతల డబ్బును రూ .15వేల రూపాయలు బాధితురాలు బి. సుజాతకు సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాముల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలికి న్యాయం కోసం సిపిఐ ఆధ్వర్యంలో అంచలంచెలుగా ధర్నాలు చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సవేరా ఆస్పత్రి పై విచారణ చేపట్టాలని కమిటీ వేసి తప్పు జరిగిందని నిర్ధారణకు రావడంతో ఆసుపత్రి పై లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ బాధితురాలి రూ .15 వేలు ఇవ్వడం పట్ల సిపిఐ నగర సమితి హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు బి. రమణ,ఆల్లిపీరా బాధిత కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## - ప్రభుత్వ వసతి గృహాలలో సన్న బియ్యం పంపిణీ చేయాలి

## - తహసిల్దార్ వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: -అద్దె భవనాలలో నడుపుతున్న ప్రభుత్వ ఎస్సీ బీసీ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని రైతు హాస్టల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని బుధవారం తాసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని నిత్యవసర ధరలు కనుగొనగా హాస్టల్ విద్యార్థులకు మెస్.కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అదేవిధంగా హిందూపురం పట్టణంలో అద్దె భవనాల్లో నడుపుతున్న ఎస్సీ బీసీ గర్ల్స్ హాస్టల్స్ ను సొంత భవనాలను లేకపోవడం వల్ల విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కనుక వీరికి సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అలాగే ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని వార్డెన్లు స్థానికంగా ఉండే విధంగా చూడాలని పిడిఎస్యు సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను కోరుతున్నాము ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు రోజులలో పెద్ద ఎత్తున హాస్టల్ విద్యార్థులతో కలిసి వారి సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి ,జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు మహేష్, మహేష్ ,రామ్ చరణ్, హర్షవర్ధన్ ,గోవర్ధన్ రాజు పాల్గొన్నారు.